మాటలే గత గాంధీలు వెలుగులో...

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 204, పేజీలు : 8+16 వెల : 6.50



మహా పంచాయత్‌పై ఢిల్లీ పోలీసుల ఉక్కుపాదం 5లో

బిజెపి ముందు తలవంచను: సిసోడియా


# దేశాన్ని ఉన్మాదంలోకి నెట్టేందుకు కుట్రలు





## కొందరి కుటిలయత్నాలు సహించం
## మేధావులు మౌనం వహించకూడదు..
## గాంధీ గురించి ఈతరం పిల్లలకు తెలియాలి
## రాష్ట్రంలో ఘనంగా జరిగిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు22:** స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తయిన ప్పటికీ... పేదల ఆశలు నెరవేరలేదు. అనేక వర్గాల ప్రజలు తమకు స్వతంత్ర ఫలాలు సంపూర్ణంగా అందట్లేదనే ఆవేదన మనకు కనబడుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొ న్నారు. వాటన్నింటిని విస్మరించి ఈ దేశాన్ని ఉన్మాద స్థితిలోకి నెట్టివేసేందుకు కుటిల ప్రయత్నాలు జరగడాన్ని మనమంతా చూస్తున్నాం, మౌనం మహించడం సరికాదు,అర్థమైన తర్వాత కూడా అర్థం కానట్టు ప్రవర్తించడం మేధావుల లక్షణం కాదు, ధీరోదాత్తులు, మేధావులు, వైతాళికులు కరదీపికలుగా మారి ఏ సమాజాన్ని అయితే సక్రమమైన మార్గంలో నడిపిస్తారో ఆ సమాజం గొప్పగా

≫2

# ఇక రంగంలోకి ప్రియాంక గాంధీ



## తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలు స్వయంగా పరిశీలిస్తానని వెల్లడి
## మునుగోడు ప్రచారానికి వచ్చే అవకాశం
### వెంకట్‌రెడ్డితో చర్చించే బాధ్యత రాజనర్సింహా,యాష్కీకి అప్పగింత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు22:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలను ఇక నుంచి ప్రియాంకగాంధీ నిశితంగా పర్యవేక్షించనున్నారు. ఢిల్లీకి ఆమె రాష్ట్ర కీలక నేతలను పిలిపించుకుని తెలంగాణ రాజకీయ పరిస్థితులు,మునుగోడు ఉప ఎన్నిక అంశాలపై ప్రధానంగా చర్చించారు. సోమవారంనాడు ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్‌తో కలిసి తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం మధుయాష్కి గౌడ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ప్రియాంకగాంధీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పినట్లు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో కూడా ఆమె పాల్గొంటారని, అయితే తేదీలు ఇంకా ఖరారు కాలేదన్నారు. ముందుగా అభ్యర్థి ఎంపిక మీద అధిష్ఠానం దృష్టి పెట్టిందన్నారు. నేతల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు మినహా విభేదాలు లేవని ఆయన పేర్కొన్నారు. కాగా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే ఉండే విధంగా ఆయనతో చర్చించే బాధ్యతను సీనియర్ నేతలు దామోదర రాజనర్సింహ, మధుయాష్కీగౌడ్‌కు ఆమె అప్పగించారు. ఏఐసిసి నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరు కాకపోవటంపై కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారు.జ. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి, మాణిక్కం ఠాగూర్ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఈనేపథ్యంలో ప్రియాంకగాంధీ నేరుగా రంగంలోకి దిగారు.

# లిక్కర్ స్కామ్‌తో నాకేం సంబంధం?



## బిజెపి నేతలపై పరువు నష్టం దావా వేస్తా
## కేంద్రంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు
## మీడియాతో ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు22:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌పై తనకు ఎలాంటి సంబంధం లేదని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఢిల్లీ బిజెపి నేతలు చేసిన లిక్కర్ స్కాం ఆరోపణలపై ఆమె స్పందించారు. తనపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేస్తున్న సహస్ర చండీయాగం, పూర్ణాహుతికి సోమవారం కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ ఆమె వివరణ ఇచ్చారు. కక్ష పూరితంగా బిజెపి తనపై ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. విపక్షాలపై బట్ట కాల్చి మీద వేయడం బిజెపి పని అని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇది ఆరోగ్యకర పరిణామం కాదన్నారు. కెసిఆర్ బిడ్డను కాబట్టి తనను బద్నాం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తనను బద్నాం చేస్తే కెసిఆర్ భయపడ తారని వాళ్లు అనుకుంటున్నారని, తాను మానసికంగా కుంగిపోతానని అనుకుం టున్నారని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదని, బిజెపి నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. ఆ ఆరోపణలపై దర్యాప్తునకు సహకరిస్తానని ఆమె వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో తనకు సంబంధం ఉందంటూ ఆరోపించిన బిజెపి నేతలపై ఎమ్మెల్సీ కవిత పరువు నష్టం దావా వేసేందుకు సిద్ధమయ్యారు. బిజెపి ఎంపీ పర్వేష్ వర్మ,మాజీ ఎమ్మెల్యే మంజిందర్ సిర్సాలపై పరువు నష్టం దావా వేయను న్నారు. తనపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు ఇంజంక్షన్ ఆర్డర్ ఇవ్వాలని కోరుతూ కోర్టును ఆశ్రయించనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆమె న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నారు. కాగా, ఒక రోజు ముందు ఢిల్లీలో బిజెపి ఎంపీ పర్వేశ్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మంజిందర్ సిర్సా మీడియా సమావేశం నిర్వహించి ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత హస్తం ఉందంటూ వివరంగా మీడియాకు తెలిపారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల సలహా మేరకే ఢిల్లీ మద్యం విధానం రూపొందిందని,తెలంగాణలోనూ అచ్చం ఇలాంటి మద్యం విధానమే ఉందని,పశ్చిమబెంగాల్‌లోనూ దీన్నే అమలు చేశారని వర్మ ఆరోపించారు. మద్యం మాఫియాను దక్షిణాది నుంచి ఢిల్లీకి తీసుకొచ్చింది కవితే అని, ఢిల్లీలోని ఫైవ్ స్టార్ హోటల్‌లో మద్యం పాలసీపై జరిగిన చర్చల్లో ఆమె పాల్గొన్నారని సిర్సా ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సిఎం

≫2

# రేవంత్ వల్లే కాంగ్రెస్ నాశనం



## ఎంపి కోమటిరెడ్డి అసమ్మతి స్వరం

**హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి నేతల మధ్య వర్గ విభేదాలు మరోసారి రోడ్డెక్కాయి. మునుగోడు ఉప ఎన్నిక కాంగ్రెస్ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించిన కీలక సమావేశానికి ముందే ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కారణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాశనమైందని వ్యాఖ్యలు చేశారు. ఆయనతో వేదిక పంచుకోలేకపోతున్నానంటూ పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారల ఇంచార్జ్ మణికం ఠాగూర్‌ను మార్చాలంటూ సోనియాగాంధీకి లేఖ రాసారు. వివరాల్లోకి వెళితే...మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించిన అనుసరించాల్సి వ్యూహం, అభ్యర్థి కసరత్తు వంటి అంశాలే అజెండాగా ప్రియాంకగాంధీ అధ్యక్షతన

≫2






## పెరిగిన విద్యుత్ యూనిట్ ధర

రూ.4.16 నుండి రూ.6.46 వరకూ పెరుగుదల

తెలంగాణ డిస్కంలపై మరింత భారం

7లో

## కరోనా సమాచారం



**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 60.12 కోట్లు

మరణాలు-64.72 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 9,531

మరణాలు - 36

**రాష్ట్రంలో కొత్తగా**

345 కేసులు

మృతులు జీరో

2లో

# కెసిఆర్ మూడో కూటమి 'లిక్కర్ ఫ్రంట్'

## పంజాబ్, బెంగాల్, ఢిల్లీ వెళ్లింది చీకటి ఒప్పందాల కోసమే
## లిక్కర్ మాఫియా వ్యక్తి ఫ్లైట్‌లో కెసిఆర్ కుటుంబ సభ్యులు ఢిల్లీ వచ్చారా? లేదా?
## సిబిఐ విచారణలో అన్నివిషయాలు బయటకొస్తాయి
## అమిత్‌షా మా గురువులాంటి వారు, చెప్పులందిస్తే తప్పేముంది?
## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కుమార్



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అన్నిపార్టీలను ఏకం చేస్తానని ప్రగల్బాలుపలికిన ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవానికి లిక్కర్‌ఫ్రంట్ పెట్టేందుకే ఢిల్లీ, పంజాబ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నేతలతో చీకటి ఒప్పందం చేసుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండిసంజయ్ ఆరోపించారు. ప్రజాసంగ్రామ పాదయాత్రలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ చౌరస్తా వద్దకు సోమవారం చేరుకుంది. విశ్వహిందూపరిషత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. లిక్కర్ మాఫీయాతో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని ఆరోపించారు. పంజాబ్‌లోని డ్రగ్స్‌ను తెలంగాణకు విస్తరింపచేయడానికి,

≫2

# రామగుండం ఎన్టీపీసీలో రణరంగం

## కార్మికులపై పోలీసుల లాఠీఛార్జి

## 10 మంది ఒప్పంద కార్మికులకు గాయాలు

7లో





హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో సోనేరావు, వనజీవి రామయ్య, పద్మజారెడ్డి తదితరులను సన్మానిస్తున్న సిఎం కెసిఆర్



వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో జెండా వందనం చేస్తున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు

# దేశాన్ని ఉన్మాదంలోకి నెట్టేందుకు కుట్రలు

≫ పురోగమించే అవకాశం ఉంటుందని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో సిఎం కెసిఆర్ పాల్గొన్నారు. ముందుగా ఆయన మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనుకున్న విధంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలనుగొప్పగా జరుపుకున్నామని చెప్పారు. మన దేశంలో మనరాష్ట్రానిది స్వాతంత్ర్యం ఊరికే రాలేదని,ఎన్నోఅమూల్యమైన త్యాగాలు,బలిదా నాలు జరిగితేనే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, మనం స్వేచ్ఛా భారతంలో స్వేచ్ఛా వాయువులు పీల్చుతున్నామన్నారు. ఒక ప్రత్యేకమైన స్థానం. స్వతంత్ర్య భారత స్ఫూర్తిని ఈ తరం పిల్లలకు,యువకులకు తెలియని వారికి విస్తృతంగా తెలియపరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టామని సిఎం తెలిపారు. అన్నింటిని మించి ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను చెప్పినట్లు విశ్వజనీనమైన సిద్ధాంతాన్ని,అహింసా వాదాన్ని,ఎంతటి శక్తిశాలులైనా సరే శాంతియుత ఉద్యమాలతో జయించొచ్చని ప్రపంచ మానవాళికి సందేశం ఇచ్చిన మహాత్ముడు పుట్టిన గడ్డ మన భారతమని,అటువంటి దేశంలో గాంధీ గురించి,ఆయన యొక్క ఆచరణ గురించి,స్వాతంత్ర్య పోరాటంలో ఉజ్వలంగా వారు నిర్వహించిన పాత్ర గురించి ఈతరం పిల్లలకు తెలియాల్సిన అవసరం ఉందని కెసిఆర్ స్పష్టం చేశారు.

**మహనీయులకు శిరసు వంచి జోహార్లు అర్పిస్తున్నాను..**

ప్రాణ,ఆస్తి త్యాగాలు,అమూల్యమైన జీవితాలు త్యాగం చేస్తే, ఎన్నో బలిదానాలు చేస్తే ఈ స్వాతంత్ర్యం వచ్చింది. స్వేచ్ఛా భారతంలో స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, 75 ఏండ్లుగా జరుగుతున్న విషయాలను మరోసారి సింహావలోకనం చేసుకోని ముందుకు పురోగమించాల్సినటువంటి పద్ధతులను ఆలోచించుకోవాల్సిన అవసరం అందరికీ ఉందని చెప్పారు. ఈ దేశాన్ని స్వేచ్ఛా వాయువులతో ఉండే విధంగా స్వతంత్ర దేశంగా మార్చేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారు. వారందరికీ శిరసు వంచి వినమ్రపూర్వకంగా జోహార్లు ఆర్పిస్తున్నానని, ఘన నివాళులర్పిస్తున్నానని కెసిఆర్ పేర్కొన్నారు.

**మేధావులు కరదీపికలుగా మారాలి...**

పేదల ఆశలు నెరవేరడటం లేదని,అడుగు వర్గాల ప్రజల్లో ఆక్రోశం ఇంకా వినిపిస్తుందని, అనేక వర్గాల ప్రజలు తమకు స్వతంత్ర ఫలాలు సంపూర్ణంగా అందట్లేదని ఆవేదన మనకు కనబడుతుందని కెసిఆర్ తెలిపారు. వాటన్నింటినీ విస్మరించి దేశాన్ని ఉన్మాద స్థితిలోకి నెట్టివేసేందుకు కుటిల ప్రయత్నాలు జరగడాన్ని మనమంతా చూస్తున్నామని, మౌనం వహించడం సరికాదన్నారు. అర్థమైన తర్వాత కూడా అర్థం కానట్టుగా ప్రవర్తించడం మేధావుల లక్షణం కాదన్నారు. ధీరోదాత్తులు,మేధావులు,వైతాళికులు కరదీపికలుగా మారి ఏ సమాజాన్ని అయితే సక్రమమైన మార్గంలో నడిపిస్తారో ఆ సమాజం గొప్పగా పురోగమించే అవకాశం ఉంటదన్నారు. అద్భుతమైన ప్రకృతి సంపదతో,ఖనిజ సంపదతో యువశక్తితతో,మానవ సంపత్తితో ఉన్న ఈ దేశం పురోగమించడం లేదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఉజ్వలమైన రీతిలో ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందని, ఈ క్రమంలోనే ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించుకున్నామని, గ్రామాల్లో,పట్టణాల్లో స్వతంత్ర ఉద్యమంపై చర్చ జరిగిందని కెసిఆర్ పేర్కొన్నారు.

**సామూహిక జాతీయ గీతాలాపన రాష్ట్రానికి గర్వకారణం**

సామూహిక జాతీయ గీతాలాపన చేయాలంటే సుమారు కోటీ మంది పాల్గొన్నారు. ఏకకాలంలో ఆలపించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని సిఎం పేర్కొన్నారు. మహాత్ముడు విశ్వమానవుడు, కొందరు అల్పులు నీచంగా మాట్లాడుతున్నారు. ఆయన గొప్పతనాన్ని యూఎన్‌వో ప్రశంసించింది. అంతర్జాతీయంగా ఏ దేశానికి వెళ్లిన ఇండియా అంటే యూ ఆర్ గ్రేట్ అని పొగడ్తల వర్షం కురిపిస్తుంటారు. గాంధీ గారి జీవిత విశేషాలు,విగ్రహాలు... విదేశాల్లో ఉన్నాయంటే భారత దేశానికి గర్వకారణం అని చెప్పారు. గాంధీ సినిమాను 22 లక్షల మంది పిల్లలు చూశారంటే 10శాతం మందికి స్ఫూర్తి కలిగిన కూడా ఈ దేశం బాగా పురోగమించడానికి వారి శక్తి సామర్థ్యాలు వినియోగిస్తున్నారని నమ్ముతున్నానని, ఇటువంటి స్ఫూర్తి ముందు కూడా కొనసాగాలన్నారు. గాంధీ మార్గంలో దేశం పురోగమించాలని, అహింసా సిద్ధాంతాన్ని ఉపయోగించుకుని తెలంగాణ సాధించామన్నారు. ఏ విధంగా పురోగమిస్తున్నామో మనకు తెలుసునన్నారు. చాలా గొప్పగా కార్యక్రమాలు నిర్వహించిన అందరికీ, ఆలరించిన కళాకారులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కెసిఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

**లహారారహాహై దేకో ఆకాశ్ పర్ తిరంగా... వార్సీ బ్రదర్స్‌కు కెసిఆర్ సలాం**

భారతవజ్రోత్సవ ముగింపు వేళ..ఎన్బీ స్టేడియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వార్సీ బ్రదర్స్ తమ కవాలి గానంతో దేశభక్తిని ప్రజ్వలింప చేశారు ఉర్దూ గీతమాలికతో వార్సీ బ్రదర్స్ సిఎం కెసిఆర్‌ను విశేషంగా ఆకట్టుకున్నారు. లహారారహాహై దేకో ఆకాశ్ పర్ తిరంగా అంటూ వార్సీ ట్రూప్ పాడిన కవాలి అందర్నీ మంత్ర ముగ్దుల్ని చేసింది. కవాలి ముగిసిన తర్వాత సిఎం కెసిఆర్ చివరలో తనదైన స్టయిల్‌లో వార్సి సోదరులకు సలాం కొట్టారు. స్వతంద్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో శంకర్ మహాదేవ్ తన గాత్రంతో అందర్నీ మైమరిపించారు. గణనాయకాయ పాటతో తన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన కర్ణాటక సంగీతంలో విద్వాంసులు,హిందుస్తానీ సంగీతంలో విద్వాంసులు,పాశ్చాత్య సంగీత కళలన్నీ అవపోసన పట్టాడు. 1988లో బ్రీత్‌లెస్ సాంగ్ పాడి ఓ కొత్త ఒరవడిని సృష్టించాడు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:22/08/22

| DAY - SINGAM SERIES Dr No:149 | DAY - KUIL SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.100000/- 864239 | 1st Prize Rs.100000/- 598721 |
| 2nd Prize Rs.7000/- 03267 | 2nd Prize Rs.7000/- 51583 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18329 19222 31581 33263 39550 | 00803 01876 04787 05893 08355 |
| 43697 46561 67781 69500 90217 | 17322 42082 59931 60999 83200 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0151 0591 1220 1535 2409 2802 5097 | 0542 1938 2985 4199 4255 5165 5430 |
| 5184 7582 9219 | 7172 8020 9459 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1745 3346 5844 6487 7324 8326 8591 | 1110 1151 3778 4212 4702 5062 6218 |
| 8993 9721 9860 | 6694 7237 9347 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0017 1306 2555 3756 5345 6886 8848 | 0189 1993 3724 5294 6626 8056 9265 |
| 0053 1410 2615 3842 5476 7029 8947 | 0355 2149 3769 5296 6679 8226 9511 |
| 0054 1655 2739 4117 5482 7036 8953 | 0488 2206 3849 5312 6695 8365 9516 |
| 0183 1725 2834 4324 6078 7054 9090 | 0534 2466 3896 5626 6772 8519 9629 |
| 0211 1851 2915 4358 6191 7151 9231 | 0661 2720 4040 5656 7124 8563 9676 |
| 0237 1860 2944 4631 6200 7240 9330 | 0748 2812 4154 5892 7130 8604 9728 |
| 0255 2099 3115 4686 6234 7264 9601 | 0804 2817 4347 5919 7251 8630 9737 |
| 0366 2104 3117 4713 6420 7411 9753 | 1195 2827 4402 5927 7339 8673 9793 |
| 0478 2115 3140 4819 6474 7596 9802 | 1264 2890 4541 6146 7565 8835 9819 |
| 0544 2172 3299 4976 6673 7689 9901 | 1396 3046 4607 6180 7596 8975 9982 |
| 0577 2242 3350 5029 6756 7810 | 1535 3215 4795 6308 7656 9043 |
| 0687 2328 3372 5034 6783 7848 | 1616 3218 4846 6399 7732 9084 |
| 0867 2329 3453 5035 6795 7915 | 1618 3234 5090 6470 7751 9140 |
| 0902 2330 3560 5141 6829 8498 | 1652 3554 5137 6506 7781 9173 |
| 1241 2333 3601 5235 6838 8799 | 1730 3639 5168 6532 7994 9234 |

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:22/08/22

| DAY - ROSA SERIES Dr No:149 | DAY - DEER SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.100000/- 411873 | 1st Prize Rs.100000/- 687395 |
| 2nd Prize Rs.7000/- 65466 | 2nd Prize Rs.7000/- 38973 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12961 15581 17860 19922 36051 | 00148 05722 07222 14590 21732 |
| 51106 54235 79704 83895 86850 | 37959 67391 84033 94045 97008 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0875 3030 3198 3220 4793 5310 8202 | 0656 0978 1062 4235 4265 4300 5408 |
| 8381 8499 9086 | 6005 6959 8107 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0983 1116 2510 3163 5793 6233 6249 | 0462 1478 1821 3581 5146 7853 7857 |
| 6597 9354 9861 | 7952 8423 8476 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1937 3472 4991 6127 7685 8978 | 0310 1974 3541 5868 7637 8701 9422 |
| 0202 2154 3557 5035 6130 7731 9033 | 0311 2128 3804 6140 7963 8807 9466 |
| 0266 2207 3583 5230 6248 7792 9067 | 0399 2422 3866 6257 8027 8820 9472 |
| 0291 2249 3644 5349 6478 7891 9092 | 0723 2771 4026 6269 8075 8850 9545 |
| 0512 2289 3789 5416 6834 7968 9156 | 0759 2834 4266 6344 8191 8898 9642 |
| 0626 2403 3934 5425 7140 7980 9161 | 0811 2956 4430 6454 8222 8957 9693 |
| 0751 2538 4219 5495 7158 7981 9294 | 0822 3113 4566 6486 8296 9001 9868 |
| 1111 2771 4353 5566 7201 7991 9353 | 0888 3142 4629 6704 8467 9071 9948 |
| 1129 2897 4370 5602 7224 8010 9389 | 0948 3147 4741 6789 8478 9129 9960 |
| 1143 3022 4388 5666 7289 8061 9951 | 0996 3167 4782 6838 8517 9220 9974 |
| 1151 3105 4415 5753 7326 8172 | 1170 3215 4873 6916 8555 9232 |
| 1161 3109 4530 5996 7404 8606 | 1248 3234 5150 7168 8562 9279 |
| 1417 3130 4614 6003 7468 8632 | 1463 3340 5584 7238 8576 9281 |
| 1507 3211 4626 6088 7543 8658 | 1862 3369 5694 7555 8587 9301 |
| 1520 3370 4735 6113 7647 8850 | 1894 3526 5778 7581 8696 9372 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:22/08/22

| DAY - THANGAM SERIES Dr No:149 | DAY - VAIRAM SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.100000/- 284927 | 1st Prize Rs.50000/- 781648 |
| 2nd Prize Rs.7000/- 89268 | 2nd Prize Rs.7000/- 54522 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 44417 45778 76760 80591 84174 | 40894 49114 51199 52847 55707 |
| 90191 91689 92210 92316 94279 | 72618 77835 93420 94851 95619 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0715 2733 3036 3383 4652 7509 7957 | 1454 1654 3532 3569 5245 5761 5860 |
| 8340 9229 9829 | 6278 7065 7094 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2388 2415 2488 2755 5463 5898 7845 | 0347 0384 3707 4841 6314 6459 7274 |
| 7923 8943 9351 | 9165 9566 9827 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1583 3146 4627 6345 7444 9380 | 0132 1593 2960 4934 6120 7702 9355 |
| 0186 1840 3154 4633 6442 7483 9450 | 0158 1811 3019 5019 6170 7860 9356 |
| 0230 1857 3175 4893 6611 7488 9554 | 0202 1941 3033 5204 6282 8092 9408 |
| 0270 1885 3412 5109 6705 7497 9719 | 0217 1969 3279 5235 6346 8115 9534 |
| 0280 1946 3474 5578 6744 7522 9800 | 0275 2085 3528 5249 6471 8194 9592 |
| 0305 1973 3607 5660 6758 7530 9806 | 0397 2146 3576 5283 6554 8286 9635 |
| 0390 2105 3721 5678 6786 7684 9824 | 0465 2422 3730 5346 6600 8305 9656 |
| 0418 2197 3782 5693 7041 7703 9885 | 0584 2439 4220 5351 6667 8328 9803 |
| 0470 2392 3969 5794 7132 7738 9919 | 0615 2523 4246 5358 6697 8334 9988 |
| 0501 2397 4028 5834 7136 7879 9934 | 0823 2526 4248 5621 7152 8852 9989 |
| 0743 2455 4078 5947 7147 8147 | 0862 2652 4324 5768 7197 8942 |
| 0873 2526 4126 6072 7193 8305 | 0999 2747 4330 5790 7329 8949 |
| 1207 2546 4314 6200 7259 8398 | 1135 2806 4641 5919 7469 9141 |
| 1387 2562 4353 6243 7318 8692 | 1419 2866 4732 5974 7611 9195 |
| 1431 2964 4482 6340 7392 8698 | 1568 2940 4883 6034 7662 9231 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:22/08/22

| DAY - NALLANERAM SERIES Dr No:149 | DAY - MANI SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.50000/- 421275 | 1st Prize Rs.50000/- 155883 |
| 2nd Prize Rs.7000/- 43241 | 2nd Prize Rs.7000/- 64337 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07175 08512 17269 21190 26386 | 00083 02149 16990 23472 37734 |
| 28427 59241 71296 82033 90071 | 49791 59579 63454 84944 98953 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0763 2640 4110 4667 4672 4927 5301 | 0030 0534 0939 2343 2565 2627 5421 |
| 5568 6600 9790 | 7679 8950 9404 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0201 0517 3493 4064 4768 5226 5785 | 0675 3087 3708 3966 4141 4524 4721 |
| 6639 9028 9537 | 5807 9254 9954 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0228 1996 3522 4809 6590 7672 9167 | 0016 1291 2961 5144 6674 7617 9250 |
| 0403 2254 3595 5040 6599 7863 9210 | 0059 1546 3088 5276 6739 7801 9252 |
| 0624 2334 3619 5044 6733 7955 9325 | 0359 1568 3184 5446 6752 7840 9276 |
| 0642 2465 3725 5084 6767 8006 9412 | 0432 1589 3239 5470 6889 7873 9313 |
| 0842 2544 3824 5199 6919 8064 9431 | 0489 1661 3326 5519 6963 8012 9397 |
| 0910 2548 4253 5218 7075 8085 9451 | 0526 1791 3449 5595 6965 8361 9450 |
| 0917 2660 4316 5239 7291 8193 9467 | 0628 1926 3700 5767 7022 8392 9663 |
| 1077 2754 4389 5315 7322 8233 9491 | 0638 1946 3842 5768 7159 8573 9759 |
| 1364 2773 4443 5339 7328 8526 9558 | 0681 2035 3878 5780 7177 8763 9813 |
| 1438 2776 4487 5340 7355 8558 9673 | 0721 2327 3969 6058 7226 8792 9922 |
| 1460 2881 4513 5713 7492 8775 | 0755 2342 4006 6376 7238 8803 |
| 1480 3039 4612 6082 7503 8897 | 0966 2470 4140 6440 7243 8840 |
| 1485 3057 4669 6140 7521 8910 | 1062 2559 4234 6505 7286 8848 |
| 1609 3512 4670 6249 7531 8985 | 1221 2701 4389 6506 7363 9033 |
| 1712 3516 4715 6544 7608 9164 | 1286 2804 4587 6524 7401 9227 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:22/08/22

| DAY - KUMARAN SERIES Dr No:149 | DAY - VISHNU SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.50000/- 533687 | 1st Prize Rs.50000/- 442570 |
| 2nd Prize Rs.7000/- 28461 | 2nd Prize Rs.7000/- 35475 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01679 05761 42330 42685 44758 | 01201 16512 29323 33905 35292 |
| 47358 66268 92312 92498 98190 | 40512 53149 71802 77674 81783 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1848 2252 2644 3366 4041 4943 6102 | 0339 1093 2328 5717 5723 6005 7393 |
| 6307 8842 9512 | 8439 8960 9220 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1735 2520 3233 3459 5011 5246 5929 | 0243 1571 1583 2702 4943 5568 5850 |
| 6762 7005 8983 | 7797 8233 8862 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0051 1707 3544 5543 6487 7562 9353 | 0182 1614 3128 4562 5566 6805 8627 |
| 0225 1730 3649 5696 6501 7672 9482 | 0321 1706 3239 4684 5684 6809 8691 |
| 0259 1906 3721 5782 6574 7729 9604 | 0454 1727 3505 4723 5738 6819 8716 |
| 0311 2016 3992 5835 6583 7842 9670 | 0531 2151 3545 4737 5739 6886 8936 |
| 0869 2079 4015 5869 6613 8024 9685 | 0570 2186 3629 4890 5978 7022 9042 |
| 0950 2113 4270 5898 6670 8029 9753 | 0639 2304 3782 4915 5981 7072 9071 |
| 1053 2406 4460 5920 6735 8052 9802 | 0700 2306 3850 5103 6045 7410 9612 |
| 1310 2491 4612 5972 6827 8352 9842 | 0767 2320 3889 5105 6126 7614 9715 |
| 1401 2561 4689 6017 6910 8420 9859 | 0803 2440 3984 5233 6293 7758 9831 |
| 1440 2616 4713 6171 6926 8610 9873 | 0811 2513 3992 5288 6368 8119 9878 |
| 1486 2657 4928 6177 7115 8780 | 0898 2604 4057 5304 6378 8221 |
| 1600 2733 5077 6254 7218 8891 | 1113 2679 4183 5325 6439 8330 |
| 1606 2862 5196 6281 7370 8964 | 1504 2867 4215 5327 6483 8416 |
| 1655 2961 5409 6407 7430 9044 | 1581 2969 4408 5387 6496 8450 |
| 1684 3234 5484 6429 7460 9248 | 1609 3026 4510 5476 6551 8512 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:22/08/22

| DAY - SWARNALAXMI SERIES Dr No:149 | DAY - LION SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.50000/- 583872 | 1st Prize Rs.50000/- 193493 |
| 2nd Prize Rs.7000/- 61690 | 2nd Prize Rs.7000/- 82679 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15178 26785 37952 48261 48874 | 14613 36277 36531 47119 47985 |
| 59411 61522 72644 83378 94338 | 58475 69546 71698 82342 93391 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0327 1087 1673 1938 2952 3243 3362 | 0462 0959 1231 2409 4253 5114 6112 |
| 5716 8427 9110 | 6538 8908 8929 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0829 1632 2886 3502 3652 4160 4670 | 1802 2600 3534 3729 4756 7342 8121 |
| 5232 5419 8509 | 8931 9097 9594 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1579 2917 4491 6262 7291 8788 | 0140 1723 3073 4645 5981 7164 8932 |
| 0396 1630 2983 4521 6279 7354 8839 | 0183 1824 3181 4714 6134 7202 9004 |
| 0540 1656 3275 4834 6351 7477 8877 | 0388 1955 3390 4795 6164 7275 9054 |
| 0591 1674 3492 4845 6358 7572 8954 | 0734 2067 3531 4839 6187 7307 9262 |
| 0604 1744 3645 4979 6454 7750 9338 | 0763 2146 3688 4905 6424 7611 9323 |
| 0655 1932 3705 5285 6532 8000 9479 | 0837 2319 3705 4960 6428 7909 9535 |
| 0906 1951 3814 5317 6617 8028 9500 | 0968 2351 3854 5021 6498 7939 9641 |
| 0952 1954 3864 5485 6710 8078 9786 | 1096 2357 4018 5301 6678 8022 9682 |
| 0983 2013 4061 5692 6849 8192 9792 | 1101 2517 4029 5437 6681 8159 9811 |
| 1014 2372 4097 5715 6890 8216 9936 | 1130 2518 4156 5573 6710 8165 9881 |
| 1031 2425 4261 5831 6902 8402 | 1430 2564 4168 5590 6717 8368 |
| 1260 2427 4288 5927 7018 8540 | 1509 2714 4258 5603 6746 8435 |
| 1425 2503 4431 5939 7153 8599 | 1517 2922 4377 5676 6860 8517 |
| 1525 2748 4432 6017 7221 8672 | 1589 2950 4420 5692 6911 8848 |
| 1534 2853 4490 6066 7239 8696 | 1642 2964 4532 5909 7039 8922 |

# లిక్కర్ స్కామ్‌తో నాకేం సంబంధం?

≫ కెసిఆర్ ప్రమేయం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై ఆరోపణలు వస్తున్నాయన్నారు. పంజాబ్‌లో లిక్కర్ సిండికేట్ చేసేందుకే కెసిఆర్ ఆ రాష్ట్రానికి వెళ్లినట్లుగా అనుమానం వస్తుందని, ఢిల్లీ ఒబెరాయ్ హోటల్‌లో ఏం జరిగిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు లిక్కర్ మాఫియాకు సంబంధించిన వ్యక్తులను కలిశారా లేదా అని ప్రశ్నించారు. లిక్కర్ మాఫియా ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లింది నిజం కాదా అని ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాలో కాంగ్రెస్ వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. టిఆర్ఎస్,కాంగ్రెస్ కలిసే లిక్కర్ దందా చేస్తున్నారన్నారు. లిక్కర్ స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపితే నిజాలు బయటపడతాయన్నారు. లిక్కర్ మాఫియాతో కెసిఆర్ కుటుంబ సభ్యులకు బినామీలు అయిన రామచంద్రం పిళ్లే, శరత్,సృజన్‌రెడ్డి, అభిషేక్‌లతో సంబంధాలు ఉన్నాయా లేవా అని ప్రశ్నించారు.

**కవిత ఇంటి ముట్టడికి బిజెవైఎం యత్నం,పోలీసుల అరెస్ట్**

ఢిల్లీలో వెలుగు చూసిన లిక్కర్ కుంభకోణం హైదరాబాద్‌లో ఉద్రిక్తలకు దారి తీసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కెసిఆర్ తనయ కవిత ప్రత్యక్షంగా పాత్ర ఉందంటూ బిజెపి నేతలు ఆరోపణలు చేయడంపై స్వయంగా కవిత ఖండించారు. సోమవారం మధ్యాహ్నం కవిత మీడియా సమావేశం ముగిశాక అదే రోజు సాయంత్రానికి ఆమె ఇంటి ముట్టడికి బిజెపి యువజన విభాగం నేతలు యత్నించారు. బిజెవైఎం కార్యకర్తలు కవిత ఇంట్లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిజెవైఎం,పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఫలితంగా అక్కడి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరికి బిజెవైఎం కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

**ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు సరికాదు: మంత్రి ప్రశాంత్‌రెడ్డి**

డిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి నాయకులు ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కవితపై నిరాధారమైన వార్తలు సృష్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. కేంద్రం వద్ద ఆధారాలు ఉంటే చట్టం ప్రకారం విచారణ చేపట్టాలని, కానీ కవిత వ్యక్తిగత ప్రతిష్టను దబ్బతీసే విధంగా వ్యవహరించొద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కెసిఆర్ పోరాడుతున్నందునే కవితపై నిరాధారమైన వార్తలు సృష్టిస్తున్నారని, ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడితే తెలంగాణ ప్రజలే బిజెపికి బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు.

**అమరవీరుల స్తూపం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం**

కవితపై బిజెపి నేతలు ఆరోపణలు చేయడాన్ని తప్పుపడుతూ టిఆర్ఎస్ నేతలు సోమవారం సాయంత్రం అమరవీరుల స్తూపం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ తగల పెట్టారు. ఈ సందర్భంగా బిజెపి నేతల తీరును ఎండగట్టారు.

# కెసిఆర్ మూడో కూటమి 'లిక్కర్ ఫ్రంట్'

≫ తెలంగాణలోని లిక్కర్ సామ్రాజ్యాన్ని పంజాబ్, ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలకు విస్తరింపచేసుకునేందుకే పరస్పర చీకటి ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. రామచంద్రపిళ్లై, శరత్, సృజన్‌రెడ్డి, అభిషేక్‌లు కేసీఆర్ కుటుంబ బినామీలని ఆరోపించారు. లిక్కర్ స్కాంపై సీబీఐ విచారణజరుపుతోందని, త్వరలోనే కుటుంబ బండారం బయటపడుతుందని స్పష్టంచేశారు. తన కుటుంబ సభ్యులపై ఆరోపణలు వస్తే ట్విట్టర్ టిల్లు ఎక్కడికి పోయిండు..? ఢిల్లీ లిక్కర్ దందాలో కాంగ్రెస్‌పార్టీ నేతలకు కూడా హస్తం ఉందని, టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు కలిసే లిక్కర్ దందా చేస్తున్నాయని, శరత్ ఎవరి బంధువు..? టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు వాటా ఉందని, ఇద్దరూ పంచుకుంటున్నారని, కేసీఆర్ కుటుంబ సభ్యులకు ప్రమేయం ఉందా లేదా సీఎం సమాధానం చెప్పాలన్నారు. అమిత్‌షాకు చెప్పులందించడంపై టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారంపై ధ్వజమెత్తారు. తనపై చిల్లరగాళ్లు చేసే ఆరోపణలు పట్టించుకోనున్నారు. అమిత్‌షా పెద్దాయన, గురువు, తండ్రిలాంటి వాడని, చెప్పులందిస్తే తప్పేముంది..? గురుద్వారాలో చెప్పులు శుభ్రం చేస్తాం. ఇందాక పాదయాత్రలో ఓ పెద్దావిడ పోలియోతో ఇబ్బందిపడుతుంటే చెప్పులు తొడిగా తప్పేముంది అన్నారు. అయినా అమిత్‌షా, మోదీలను కలిసేందుకు, వారిని టచ్ చేసేందుకు ఎంతోమంది ఎదురుచూస్తుంటారని, ఎందుకంటే వారిని స్పృశిస్తే దేశభక్తి ఎక్కువతదన్నారు. ఎంతో ధైర్యం కలుగుతుందన్నారు. కలెక్టర్లు కేసీఆర్ కాళ్లు మొక్కారు, దన్ని ఏమనాలి, కేసీఆర్‌ను ముట్టకోవడానికే భయపడతారు. అదే కేసీఆర్‌ను తాకితే ఏమొస్తది.. మందు, సిగరెట్ వాసన్న తప్ప అని ఎద్దేవా చేశారు. లిక్కర్ దందాపై సీబీఐ విచారణ చేస్తుందని, ఈస్కాంలో కేసీఆర్ కుటుంబం దోషులుగా తేలుతారని, అమిత్‌షా-జూనియర్ ఎన్‌టీఆర్ కేవలం త్రిపుల్‌ఆర్ సినిమా పై మాత్రమే కలిశారని, జూనియర్ ఎన్‌టీఆర్ నటనకు ముగ్దుడై మాత్రమే కలిశారని, కేసీఆర్‌ది అంతా మేకపోతు గాంభీర్యం అన్నారు. మునుగోడు భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మునుగోడు ప్రజలు బీజేపీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనే విషయం అర్థమైందని, కేసీఆర్ సభ ఫెయిల్ అయ్యిందన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో సమావేశమైన ఎపి సిఎం జగన్

# రేవంత్ వల్లే కాంగ్రెస్ నాశనం

≫ కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరు కావాలంటూ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశించినప్పటికీ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వచ్చేశారు. సోనియాగాంధీ నివాసంలో ప్రియాంకగాంధీ, కెసి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కి, శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క, జీవన్‌రెడ్డితో పాటు పలువురు సీనియర్లు హాజరు అయ్యారు. ఉదయం వరకు ఢిల్లీలో ఉన్న సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చారు. ఉదయం సైతం సమావేశాలు హాజరు కావడం, సాయంత్రం హాజరు కాకపోవడంపై హైకమాండ్ సైత ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌పై సంచలమైన వ్యాఖ్యలు చేశారు. దీంతో మరోసారి కాంగ్రెస్ నేతలో మధ్య బీకర వర్గ విబేదాలకు బయటకు వచ్చాయి.

**సోనియాగాంధీకి కోమటిరెడ్డి లేఖ**

హైకమాండ్‌తో జరిగిన భేటికిఎందుకు హాజరు కాలేదనే అంశంపై పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖ రాసారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే కొత్తడిమాండ్‌ను తీసుకుని వచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌గా ఉన్న మణికం ఠాగూర్‌కు అనుభవం లేదని, కమలనాత్ లాంటి సీనియర్ నేతలను ఇంచార్జ్‌గా నియిమంచాలన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని టిపిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డిని మార్చి ఆ స్థానంలో మరోకరిని నియమించాలని సూచించారు. అలా చేయని పక్షంలో తెలంగాణాలో కాంగ్రెస్ బతికే అవకాశం లేదని వ్యాఖ్యానించారు. ఎంపిగా ఉన్న తనకు కనీస సమచారం లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ తరహా చర్యలతో తనను ఉద్దేశ్యపూర్వకంగానే అవమానిస్తున్నారన్నారన్నారు. మణికం ఠాగూర్ దొంగనాటకాలు ఆడుతున్నారన్నారు. నేను పార్టీ మారే ప్రసక్తే లేదని లేఖలో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

23-8-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
ద్వాదశి పూర్తి; ఆరుద్ర ఉ.11-13
వర్జ్యం రా.12-31 ల 2-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. చిరు వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. నూతన వాహన యోగం.

**కర్కాటకం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.

**సింహం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**కుంభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**మీనం:** శుభకార్యాలకు హాజరవుతారు. రియల్ ఎస్టేట్ రంగంలోనివారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 345

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 22:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 345 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,32,219పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 23,780మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,72,01,721మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,25,356మంది కోలుకోగా (99.18శాతం) సోమవారం 146 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2752కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 146కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# నన్నుకూడా అరెస్టు చేస్తారేమో?: కేజ్రీవాల్

**అహ్మదాబాద్, ఆగస్టు 22:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరిలో జరగనున్న వేళ అక్కడ తమ సత్తా చాటేందుకు ఆప్‌నేతలు పావులు ముమ్మరంగా కదుపుతున్నారు. కొన్ని నెలల కాలంలోనే కేజ్రీవాల్ ఐదుసార్లు గుజరాత్‌పర్యటనకువెళ్లారు. ఇందులోభాగంగా సోమవారం గుజరాత్‌లో ఆయన మాట్లాడుతూ సిసోడియా ప్రపంచంలోనే గొప్ప విద్యాశాఖ మంత్రి అని కొనియాడిన కేజ్రీవాల్ ఆయన ఫోటో న్యూయార్క్‌టైమ్స్‌లో ప్రచురితం అయిన అంశంప్రస్తావించారు. భారత రత్నతో గౌరవించాల్సిన కేంద్రం ఆయనపై కేసులుపెట్టి వెంటాడుతోందని విమర్శించారు. ఇది మీకు సిగ్గనిపించడంలేదా అని ప్రశ్నించారు.

మూడునాలుగురోజుల్లో మనీశ్ సిసోడియా అరెస్టు కావచ్చుని తెలుస్తోందని, ఎవరికి తెలుసు. గుజరాత్ ఎన్నికలకోసమే ఇదంతాచేస్తున్న కేంద్రం త్వరలో నన్ను అరెస్టుచేసినా ఆశ్చర్యంలేదని వెల్లడించారు.

# ఖమ్మంపల్లి సీతారామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ

**- భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన జడ్పీ చైర్మన్, సర్పంచ్**

**- ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలని వేడుకున్న సర్పంచ్ సముద్రాల రమేష్**



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి సీతా రామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి సోమ వారం భూమి పూజ జరిగింది. భూమి పూజ కార్యక్రమానికి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజారులు దూలం రమేష్ అవధాని మంత్రోచ్ఛరణల నడుమ ఆలయ నిర్మాణానికి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, సర్పంచ్ సముద్రాల రమేష్ కొబ్బరి కాయ కొట్టి, భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సముద్రాల రమేష్ మాట్లాడుతూ... గ్రామస్థుల నుంచి సేకరించిన విరాళాలతో ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలను చల్లంగా ఉండేలా దీవించాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు జడ్పీ చైర్మన్ పుట్ట మధూ కర్‌తో పాటు పలువురు ప్రజాప్రతి నిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చెలుకల స్వర్ణలత అశోక్, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, తెరాసా మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీశైలం యాదవ్, ఎంపిటిసి అల్లం తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల వాణి, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు అల్లం నారాయణ, తీర్థాల లక్ష్మయ్య, పెట్టెం లింగయ్య, కెక్కర్ల శ్రీనివాస్, తీర్థాల మల్లయ్య, గ్రామస్థులు చంద్రగిరి దుర్గయ్య, పోరోజు నందం, ఉగ్గె వెంకటేశం, సమ్మయ్య, జైనే గంగాధర్ తదితరులున్నారు.

## అమృతోత్సవాల స్ఫూర్తితో అభివృద్ధి సాధనకై పోరాడుదాం

**- విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి**

మంథని - ప్రభాతవార్త




దేశానికి సా వ్వతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించుకుంటున్న అమృతోత్సవాల స్ఫూరి_తో మంథని ప్రాంత అభివృద్ధికి పోరాడుదామని మంథని విద్యార్థియువత అద్యక్షుడు కొండేల మారుతి అన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 8నుండి 22 వరకు జరిగిన వజ్రోత్సవాల సామాజిక స్ఫూర్తిని నింపాయని ఈ సందర్భంగా విద్యార్థి యువత ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీలు నిర్వహించటం జరిగిందన్నారు. యువతీ యువకులు సాహిత్య, సాంస్కృతిక సామాజిక రంగాల్లో రాణిస్తూ మంథని అభివృద్ధికి పోరాటాలు చేయాలని ఆయన సూచించారు. అమృతోత్సవాల ముగింపు సందర్భంగా ఆయన వివిధ రంగాల్లోని వారిని శాలువతో సన్మానించారు.

## జేఎన్‌టియూలో ముగిసిన వజ్రోత్సవ వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టియూలో 75వ స్వాంతత్ర దినోత్సవంను పురస్కరించుకొని 13 రోజులుగా నిర్వహింస్తున్న వజ్రోత్సవ సోమవారంతో ముగిసాయి. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టియూహెచ్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 75వ స్వాంతత్ర దినోత్సవంను పురస్కరించుకొని వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 13 రోజులుగా ఆటల పోటీల్లో పాటలు, రంగోలి, ఏకపాత్రాభినయం, వ్యాసరచన, వృకత్వ, చిత్రలేఖనం, చెస్, వివిధ కార్యక్రమాలను కళాశాల యాజమాన్యం నిర్వహించిన విషయం విధితమే, కాగా ఈ వివిధ పోటీల్ల గెలుపొందిన విద్యార్థులకు సోమవారం కళాశాల సెమినార్ హాల్లో బహుమతులను వైస్ ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పింగిలి కృష్ణారెడ్డి, తదితరులున్నారు.

## ఉచితంగా గ్యాస్ సిలిండర్, స్టవ్ అందజేత

రామగిరి-ప్రభాతవార్త




ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండుతున్న మహిళ సంఘం సభ్యులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్‌తో పాటు స్టవ్ అందజేత రత్నపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ సోమవారం అందజేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్‌లో గల ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వ పథకం ద్వారా మధ్యాహ్న బోజనం వండుతున్న మహిల సంఘం సభ్యులు కట్టేల పోయిపై వండుతు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని అలాగే కట్టేల పొయ్యిపై వంటలు సరిగా కావడం లేదని విద్యార్థుల, ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకు రావడంతో సర్పంచ్ పల్లె ప్రతిమ ఉచితంగా గ్యాస్ సిలిండర్, స్టవ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం వండుతున్న మహిళ సంఘం సభ్యులు, పాఠశాల ప్రదానోపాధ్యాయులు వేగొలపు సదానందం, ఎంపిటిసీ, కార్యదర్శి, తదితర నాయకులున్నారు.

## ఘనంగా తాజోద్దీన్ బాబా శతజయంతి వేడుకలు

మంథని రూరల్- ప్రభాతవార్త



హజ్రత్ సయ్యద్ మహ్మద్ బాబా తాజోద్దీన్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా హజరైన సూఫీ ఎస్‌ఎం అజార్ బాబా మాట్లాడుతూ బాబా తాజోద్దీన్ మహోన్నతమైన వ్యక్తి అని గొప్ప ఆధ్యాత్మి వేత్త గురువు అని ఆయన భోధనలు పాటించిన వారికి కష్టాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దార్థి శ్రీనివాస్,లక్ష్మణ్‌యాదవ్, రాజబాబు, ఎస్‌కె జాకీర్, ఆకుల సంతోష్, రమేవ్, ఎండి అహెసన్, వెంకటేశ్,మహేందర్, కాల్వశ్రీకాంత్, నాగరాజు, తాజోద్దీన్ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## వికాస్ డిగ్రీ కాలేజిలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




సిరిసిల్ల పట్టణంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలను సోమవారం వికాస్ కాలేజి ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజి అధ్వర్యంలో 150 మీటర్ల జాతీయ జెండాను విద్యార్థులు ఊరేంగిపుగా జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను కళాశాలలో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, టిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల సతీమణులకు సన్మానం

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాలసాని రాజయ్య సతీమణి బాలసాని సాయమ్మను, సీతారామ్ కాచే సతీమణి కాచే కమలను ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తమ భర్తలకు అన్ని విధాల తోడుగా ఉంటూ వారిని ప్రోత్సహించిన భార్యల పాత్ర ఎంతో గొప్పదని, వారికి సన్మానం కార్యక్రమం, జిల్లా గ్రంథాలయ సంస్థ చేపట్టడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, గ్రంథాలయ ఇన్‌ఛార్జి ఎండి.గఫార్, డాక్టర్ మునింధర్, యుసాఫ్ ఖాద్రి, స్వరూప, ప్రేం సాగర్, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బట్టల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థిని,విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతనికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధనను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు.పాఠశాలలోని విద్యార్థులకు ముగ్గులపోటిలు,వ్యాసరచన పోటిలు నిర్వహించారు.పోటిలు గెలుపోందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సర్వశిక్ష అభియాన్‌లో భాగంగా ఏకరూప దుస్తులను పంపిణి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు కౌన్సిలర్ చెన్నమనెని కీర్తన,టిఆర్‌ఎస్ సినియర్ నాయకులు చీటి నర్సింగరావు,అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారాయణ,9వార్డు కౌన్సిలర్ లింగంపెల్లి సత్యనారయణ,కమిటి చైర్మన్ జీవన్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఆసుపత్రిలో సదరం శిభిరం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సదరం శిభిరంలో 27 మంది దివ్యాంగులకు పరిక్షలు నిర్వ హించారు. ఆసుపత్రి సూపరిండెంట్ మురళీదర్ రావు అధ్వర్యంలో దివ్యాంగులను పరిక్షలు నిర్ధారణ చేశారు. మానసిన వైద్య నిపుణులు 7గురికి పరిక్షలు నిర్వహించారు. వినికిడి వైద్య నిపుణులు మోహన కృష్ణ, 20మందకి పరిక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో ఏపిఓ పాపారావు,వేణుకుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పట్టణంలోని 7వ వార్డులో పట్టణ ప్రగతి, ఎస్ఎఫ్‌సి, మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా రూ.50.26లక్షల తో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, కౌన్సెలర్ కనకలక్ష్మి శ్రీకాంత్ ,పిఎసిఎస్ చైర్మన్ మాదిరెడ్డి, నర్సింహారెడ్డి, కౌన్సెలర్ గాదె మాధవి, పూదరి చంద్రశేఖర్, పైడ రవి, అష్రఫ్, వార్త శ్రీధర్, చిరంజీవి, పెద్ది వెంకటేష్, రేవెల్లి స్వామి తదితరులున్నారు.

## మూడు ఆటో రిక్షాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



స్వచ్ఛ భారత్ నిధుల నుంచి నూతనంగా కొనుగోలు చేసిన మూడు ఆటో రిక్షాలను మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, చైర్ పర్సన్ మాట్లాడుతూ స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దడానికి పట్టణ ప్రజలు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా మున్సిపల్ కౌన ఎ్సల్ సహకారంతో పెద్దపల్లి మున్సిపల్‌కు నూతనంగా ఒక జెసిబి, హైడ్రాలిక్ ల్యాడర్ కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సెలర్లు, కమీషనర్ సిహెచ్.తిరుపతి, మెనేజర్ శివ ప్రసాద్, ఎంఎఇ సతీష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ప్రమాదవశాత్తూ వ్యాన్ బోల్తా

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారు కల్వర్టు వద్ద వేములవాడ నుండి కోరుట్లకు వెళ్తున్న అశోక లే ల్యాండ్ వ్యాన్ టిఎస్21టి2032 నెంబరు గల వాహనం సోమవారం సాయంత్రం అదుపుతప్పి కల్వర్టు పక్కన గల పొలంలో దూసుకెళ్లి బోల్తాపడింది. దీంతో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ సందర్భంగా చందుర్తి మండల ప్రజలు మాట్లాడుతూ ఈ కల్వర్టు వద్ద చాలా ప్రమాదాలు జరిగాయని, ఎలాంటి సూచిక బోర్డులు లేవని సూచిక బోర్డులు ఏర్పాటు చేసి కొత్త బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇకముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆర్అండ్‌బి అధికారులను కోరుతున్నారు.

## వినియోగదారులకు సమాచారం ఇవ్వకుండా సదస్సులా

చందుర్తి, ప్రభాతవార్త :

వినియోగదారులకు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ మేళా సదస్సును నిర్వహించడం ఎంతవరకు సమంజసమని రామన్నపేట గ్రామ సర్పంచి దుమ్ము అంజయ్య అన్నారు. గ్రామాల్లో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం ఒకరోజు ముందుగా ప్రకటనలు ఇచ్చి రెండు మండలాల చొప్పున నిర్వహించాల్సిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కర వేదికను ఐదు మండలాలకు కలిపి నిర్వహించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వక పోవడంతోనే చందుర్తి మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ పెరిక సంఘంలో ఏర్పాటు చేసిన సదస్సుకు వినియోగదారులకంటే విద్యుత్ సిబ్బంది ఎక్కువగా కనిపించారన్నారు.బయటకు పొక్కకుండా ఉండడం కోసమే స్థానిక అధికారులు ముందుగా సమాచారం ఇవ్వలేదని అన్నారు.

# మంథనిలో అడ్డుఅదుపు లేకుండా సాగుతున్న రేషన్‌బియ్యం దందా..!

### - పేదల కడుపు కొడుతున్న అక్రమార్కులు

మంథని రూరల్ - ప్రభాతవార్త





ప్రభుత్వ పేదలకు అందిస్తున్న రేషన్‌బియ్యాన్ని పక్కదారిపట్టిస్తూ గ్రామాల్లో ఏజెంట ్ల ద్వార పిడిఎస్ రేషన్‌బియ్యాని సేకరిస్తూ అక్రమ రవాణా చేసే అక్రమార్కులు మంథని మండలం లో రెచ్చిపోతున్నారు. మంథని మండల ంలోని వివిధ గ్రామాల నుండి రేషన్ ్‌బియ్యాన్ని తమ ఏజెంట్ల ద్వార సేకరించి మంథనిలో ఒక వ్యాపారి తన వద్ద రహస్యంగా నిల్వఉంచుకుంటూ లారీల కొద్ది బియ్యాని ్ని సేకరించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనిలో బాగంగా సోమవారం మంథనిలో పోలీసుల పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో 30 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టుబడిన సంగతి తెలిసిందే. గత కొద్ది నెలల నుండి మంథని మండలంలో జోరుగా రేషన్‌బియ్యం దందా దర్జాగా సాగుతున్నను సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటంతో మరింత రెచ్చిపోయిన బియ్యం మాఫియా ఇష్టారాజ్యంగా నడిపిస్తున్నారు. రేషన్‌బియ్యం తరలింపులో వారు నిర్బయంగా ముందుకుసాగుతున్నారు. ఎవరైన రేషన ్‌బియ్యం ఎక్కడి తరలిస్తున్నారని అడుగితే వారిపైన బెదిరింపులకు దిగుతున్నారంటే వారు సంబంధిత అధికారుల మద్దతు ఎంతవరకు ఉందో తెలుస్తుంది. గ్రామాల్లో రేషన్‌డీలర్లతో బియ్యం అక్రమార్కులు కుమ్మకై వారి వద్ద నుండి బియ్యాన్ని సేకరించి ఇతర ప్రాంతాలకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఈ అక్రమార్కులు రాత్రి సమయంల తెల్లవారు జామున మంచిర్యాల మీదుగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు నిఘాను మరింత కఠినం చేసి పేదలకు అందాల్సిన బియ్యం దళారుల పాలు కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి గొప్ప సంఘ సంస్కర్త

### జయంతి వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ ముకరంపుర, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమరయోధులు రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి గొప్ప సంఘ సంస్కర్త అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి కార్పోరేటర్ రమణారెడ్డి ఆద్వర్యంలో రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి జయంతి వేడుకలు కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల ఎదురుగా ఉన్న ఆయన విగ్రహం వద్ద నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాజా బహదూర్ వెంకట్రాంరెడ్డి ప్రభుత్వ ఉద్యోగిగా అనేక ప్రాంతాల్లో విధులు నిర్వహించి తనదైన శైలిలో సమాజానికి సేవ చేసి సంఘ సంస్కర్తగా రాణించారని తెలిపారు. విధ్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో , నిజాం వ్యతిరేక పోరాటంలో తనదైన పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ బండ సుమ రమణారెడ్డి, రావుల కిరణ్, రేకులపల్లి రవీందర్, తిరుమల, న్యాలకొండ ప్రసన్న, సత్యనారాయణ, మోతె గంగారెడ్డి, సునీత తదితరులున్నారు

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు సర్పంచ్ కొండ వెంకటేష్ అధ్యక్షతన బహుమతుల ప్రదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ దత్తు ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. అలాగే గ్రామ పంచాయతీ సిబ్బందికి, అంగన్‌వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు వారి సేవలను గుర్తించి ఎంపిడిఓ విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపివో ఆరిఫ్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి ఆనంద చారి, వార్డు సభ్యుడు ఎద్దు రాజయ్య తదితరులున్నారు.

## సూరయ్యపల్లి పంచాయతీ అక్రమాల కేసు అక్టోబర్ 17కు వాయిదా

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం సూరయ్యపల్లి గ్రామపంచాయితీ పరిధిలో జరిగిన అనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై సోమవారం లోకాయుక్తలో జరిగిన విచారణలో డిపివో ఇచ్చిన నివేదికపైన అభ్యంతరాల కోసం ఉపలోకాయుక్త న్యాయమూర్తి ఈ కేసును అక్టోబర్ 17కు వాయిదా వేసినట్లు ఫిర్యాదుదారుడు డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ తెలిపారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మండలంలోని సూరయ్యపల్లి గ్రామ పంచాయితీ పరిదిలో పంచాయితీ అనుమతి లేకుండా పలు అక్రమ నిర్మాణాలు, లేఅవుట్ లేకుండా డిటిసిపి అనుమతి రాకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారాల పేరుతో వ్యవసాయ భూముల్లో జరిగిన పలు నిర్మాణాలపై లోకాయుక్తలో మార్చి 19న తాను ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదు దారుడు తెలిపారు. కాగా తన ఫిర్యాదు పైన స్పందించిన లోకాయుక్త కేసును అక్టోబర్ 22న విచారణకు స్వీకరించి పెద్దపల్లి పంచాయితీ అధికారిని నివేదికను అందించాలని ఆదేశించారని తెలిపారు. దీనిపైన డిపివో లోకాయుక్తకు ఇచ్చిన నివేదికలో సూరయ్యపల్లిలో అనుమతి పొందిన రియల్‌ఎస్టేట్ వెంచర్లు ప్రస్తుతం లేవని సర్వేనంబర్ 329తో పాటు ఇతర వాటిల్లో జరిగిన నిర్మాణాల్లో పంచాయితీ డిటిసిపి అనుమతులు లేవని అట్టినిర్మాణాలను నిలిపివేశామని ఈ విషయంపైనా ఆగస్టు 8న ఎంపివో ఇచ్చిన నివేదిక ప్రకారం డిపివో లోకాయుక్తకు తెలిపారని ఆయన తెలిపారు. కాగా సోమవారం జరిగిన లోకాయుక్త విచారణలో డిపివో ఇచ్చిన నివేదికను లోకాయుక్త న్యాయమూర్తి తన అందించారని దీనిపైన అభ్యంతరాల దాఖలుకు అక్టోబర్ 17 కేసు వాయిదా వేసినట్లు సతీష్ తెలిపారు.

## పాఠశాల బంద్‌ను విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త :



నేడు మంగళవారం జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ కోఆర్డినేటర్ గుండా థామస్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన చందుర్తి మండల కేంద్రంలో మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌ను కులతత్వంతో హత్య చేయడాన్ని నిరసిస్తూ ఆగస్టు 23న మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఈ బంద్‌కు స్వచ్ఛంద సహకరించాలన్నారు. అన్ని కళాశాలలు, విద్యాసంస్థలు బంద్ పాటించాలని థామస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లింగంపల్లి వెంకన్న, సురేష్, చైతన్య, అరుణ్, శేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయసాధనకు కృషి చేయాలి

### గొల్లపెల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యం

గొల్లపెల్లి,(ప్రభాతవార్త) :
గొల్లపల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన స్వాతంత్ర్య దిన వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి గొల్లపెల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరంలో అమరులైన సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని, అదే వారికి అందించే సరైన ఘన నివాళి అని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలని, క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య సూచించారు. స్వాతంత్ర్య దిన వజ్రోత్సవాలలో భాగంగా కళాశాలలో పక్షం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా ఆటల పోటీలు నిర్వహించామని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో టీఆర్ఎస్ మండల కార్యదర్శి చౌటపల్లి తిరుపతి, కళాశాల లెక్చరర్లు రేమిడి మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రసాద్, తిరుపతి, బాలరాజు, రాజ్‌కుమార్, శ్రీనివాస్, నాగలక్ష్మి, రాంప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజీనామా చేయాలి

### జిల్లా బిజెపి అధికార ప్రతినిధి భూమి రమణ

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :



జగిత్యాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి భూమి రమణ సోమవారం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల అంటేనే స్కాంలు.. లిక్కర్ అంటేనే వారి ఇంటిపేరు అని, మిషన్ భగీరథ, కాకతీయలో స్కామ్‌లు చేస్తూ కోట్ల ఆస్తులు సంపాదించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. సాధారణ జీవితం గడిపే మీకు ఇన్ని కోట్ల ఆస్తులు ఎక్కడివని, లిక్కర్ కేసుల్లో ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఖచ్చితంగా ఉందని ఆయన ఆరోపించారు. ఆరోపణలు నిరూపించుకొని రాజకీయంలోకి రావాలని ఎమ్మెల్సీ కవితకు సవాల్ విసిరారు.

## నేడు ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ చేతుల మీదుగా చిగురుమామిడి జీపీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం

చిగురుమామిడి, (ప్రభాతవార్త)



చిగురుమామిడి గ్రామ పంచాయితీ కార్యాలయ నూతన భవనం ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ చేతుల మీదుగా మంగళవారం రోజున ప్రారంభోత్సవం జరుగు తుందని సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో రోజుల స్వంత కార్యాలయ భవనం నిర్మాణం కల నెరవేర బోతున్నందుకు ఆనందంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, చిగురుమామిడి పాలక వర్గం, గ్రామస్థులు తదితరులు పాల్గొంటారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేయనున్నట్లు రెవెన్యూ శాఖ తెలిపింది.

## సింగరేణి డిస్పెన్సరీలో నలుగురికి కరోనా నిర్ధారణ

రామగిరి-(ప్రభాతవార్త)
రామగిరి మండలంలోని సెంటినరీకాలనీ సింగరేణి డిస్పెన్సరీలో సోమవారం నిర్వహించిన కరోనా వ్యాధి నిర్ధారణ టేస్టుల్లో నలుగురిలో వ్యాధి నిర్ధారణ అయినట్లు ఆర్జీ3 ఏరియా అధికార ప్రతినిధి తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సెంటినరీకాలనీలో ఉన్న డిస్పెన్సరీలో మొత్తం 10 మందికి వైద్యులు కరోనా నిర్ధారణ పరీక్షలను నిర్వహించగా నలుగురికి వ్యాధి నిర్ధారణ కావడంతో వారికి మందులను ఇచ్చి హోం క్వారెంటెన్‌లో ఉంచినట్లు తెలిపారు.

## 29వ రోజుకు చేరిన విఆర్ఏల నిరవధిక సమ్మెలో భాగంగా మానవ హారాలు

జగిత్యాల బ్యూరో ,(ప్రభాతవార్త) :



జగిత్యాల ఆర్డిఓ కార్యలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర విఆర్ఎ జాక్ కమిటీ సూచనల మేరకు సోమవారం ఉదయం 12:00 గంటలకు విఆర్ఏల నిరవధిక సమ్మెలో భాగంగా జగిత్యాల డివిజన్ విఆర్ఏ జాక్ ఆధ్వర్యంలో తహశీల్ చౌరస్తా వద్ద మానవ హారాలు నిర్వహించినారు. ఇందులో జగిత్యాల డివిజన్‌లో గల 396 విఆర్ఏలు పాల్గొన్నారు. న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ధ్యాగల గంగారాం, కో చైర్మన్ సుంకం తిరుపతి, కోశాదికారులు రెంటం వెంకటేష్, కోమల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి తుమ్మల నాగరాజు, డివిజన్ చైర్మన్ ప్రవీణ్, ఆమని గంగా, చిట్టిమల్ల శ్రీను, అశోక్, అంజలి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌కై జిల్లా విద్యాదికారికి వినతి

### ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ గంగారాం

జగిత్యాల బ్యూరో ,(ప్రభాతవార్త) :



రాజస్థాన్ లో కులహత్యకు గురైన ఇంద్రకుమార్ మెగ్వాల్ ఘటనకు నిరసనగా మంగళవారం విద్యాసంస్థల బంద్‌కై ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు సహకరించాలని జిల్లా ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ గంగారాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా దళితుల జీవితాల్లో ఇంకా అంటరానితనం పోలేదన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఒక ప్రభుత్వ పాఠశాలలోని కుండలోని నీటిని తాగిన దళిత విద్యార్థిని అక్కడి ఉపాధ్యాయుడు కులం పేరుతో విచక్షణంగా కొట్టాడని దీంతో ఆ విద్యార్థి మృతి చెందాడన్నారు. ఈ సంఘటనను నిరసిస్తూ ఈ నెల 23న ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారని స్థానిక విద్యాసంస్థల యాజమాన్యం సహకరించాలని గంగారాం కోరారు. ఆయన వెంట ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, ప్రచార కార్యదర్శి బొనగిరి కిషన్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జీ సురుగు శ్రీను(జగన్), యువసేన జిల్లా ఇంచార్జీ బొల్లె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ కళాకారుడికి సన్మానం

జగిత్యాల బ్యూరో ,(ప్రభాతవార్త) :



జగిత్యాల పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు డా.గుర్రం దయాకర్‌ను సోమవారం ఒమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ అధ్యక్షులు డా.నరేంద్ర పన్నీరు శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా డా.నరేంద్ర పన్నీరు మాట్లాడుతూ ప్రభుత్వం సూక్ష్మ కళాకారులు ఎంతో కష్టపడి కళాఖండాలు సృష్టిస్తున్నారని ప్రభుత్వం సూక్ష్మ కళాకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నమోదు చేయాలని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒమాన్ ఫ్రెండ్స్ ఉపాధ్యక్షులు మంచికట్ల కుమార్, కార్యదర్శి వంకాయల కార్తిక్, సహ కార్యదర్శి విలాసాగరం శ్రీనివాస్, వికాస్ రావు నీలగిరి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పాదయాత్రకు మద్దతు

కొడిమ్యాల (ప్రభాతవార్త):



భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ చేపట్టిన మూడవ విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలో కొడిమ్యాల మండలంలోని డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు డబ్బు గౌతమ్ రెడ్డి బండి సంజయ్‌కుమార్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోనిపలు సమస్యల గురించి అభివృద్ధి పనుల గురించి ఎంపికి వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

## విద్యార్థి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

### - ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచంద్రం

సైదాపూర్, ఆగస్టు 22, (ప్రభాతవార్త) :



రాజస్థాన్ రాష్ట్రంలో దళిత విద్యార్థి మృతికి కారణమైన ఉపాధ్యాయున్ని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచంద్రం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న నేటి కుల వివక్ష కొనసాగడం దారుణమన్నారు. కుండలో నీళ్ళు తాగాడు అనే నెపంతో అగ్రకులానికి ఉపాధ్యాయుడు దళిత విద్యార్థిని తీవ్రంగా కొట్టడంతో ఆ బాలుడు మృతి చెందాడని ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు జరిగే బంద్‌ను ప్రతి ఒక్కరు సహకరించి బంద్ విజయవంతానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకట్రాజం, ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోచంపల్లి సహదేవ్, నాయకులు దేవునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

హుజూరాబాద్, ఆగస్టు 22, (ప్రభాతవార్త) :



మండలంలోని జూపాక గ్రామానికి చెందిన తాళ్ళపల్లి బిక్షపతిపై దాడి చేసి హత్య చేసిన అదే గ్రామానికి చెందిన తాళ్ళపల్లి రాజేష్ అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెల 31న జూపాక గ్రామంలో బర్రెను కట్టేసే స్థలం విషయంలో రాజేష్ తన బాబాయ్ బిక్షపతికి మధ్య గొడవ జరుగగా కర్రతో దాడి చేశాడు. అదే రోజు సాయంత్రం ఈ విషయాన్ని పెద్ద మనుషులకు తెలుపేందుకు వెళ్తున్న బిక్షపతిపై రాజేష్ మళ్ళీ దాడి చేసి గాయపర్చడని ఆయన తెలిపారు. అస్వస్థతకు గురైన బిక్షపతి ఈ నెల 3న మృతి చెందగా మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా రాజేష్‌పై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సిఐ వెంట ఎస్ఐ రాజన్న ఉన్నారు.

## రక్తదానం చేసిన ఛత్రపతి శివాజీ యువసేన సభ్యుడు

కమాన్‌పూర్, (ప్రభాతవార్త).



మంచిర్యాల జిల్లాకు చెందిన బిక్కూరి భూమయ్య అనే వ్యక్తి డయాలసిస్‌తో కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. డాక్టర్లు అతనికి రక్తం అవసరం ఉందని చెప్పగా, వారి కుటుంబ సభ్యులు రక్తం గ్రూప్ ఓ పాజిటివ్ కావాలని ఛత్రపతి శివాజీ యువసేన మండల అధ్యక్షుడు జంగపల్లి సతీష్‌ను సంప్రదించగా, ఛత్రపతి శివాజీ యువసేన సభ్యుడు దుర్గి సతీష్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాత సతీష్‌ను ఛత్రపతి శివాజీ యువసేన మండల అధ్యక్షుడు జంగపల్లి సతీష్, భూమయ్య కుటుంబ సభ్యులు అభినందించారు.

# 75అడుగుల జాతీయ జెండాను ఎగురవేసిన జెడ్పీటీసీ బొద్దుల

**సుల్తానాబాద్,ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో 75వ వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో 75అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఏర్పాటు చేసి జెండాను జూలపల్లి జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా జెడ్పిటీసీ బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వగ్రామమైన తేలుకుంట గ్రామంలో 75అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎందరో మహనీయులు వారి జీవితాలను అర్పించి ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రాన్ని సాధించారని, వారి త్యాగ ఫలితమే ఈ రోజు మనం పీలుస్తున్న ఈ స్వేచ్ఛా వాయువులు అని అన్నారు. ప్రతి ఒక్క భారతీయుడు దేశం పట్ల గౌరవంతో బాధ్యతతో ఉండాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 8న వజ్రోత్సవ వేడుకలను హైదరాబాదులో ప్రారంభించడం జరిగిందని ఆ రోజు నుంచి ఈ రోజు వరకు 15రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. వజ్రోత్సవాలలో భాగంగా తేలుకుంట గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. మాజీ సైనికుడు నాగులపల్లి గ్రామపంచాయితీ సెక్రటరీ సంపత్ కుమార్ ను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. సైనికులు దేశం కోసం చేస్తున్న సేవను కొనియాడారు. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల, కాకతీయ పాఠశాల విద్యార్థినఇ విద్యార్థులు భారతదేశం పఠము ఆకారంలో మానవహారం, 150మీటర్ల జెండాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం



**రామడుగు, ప్రభాతవార్త:** శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం సోమవారం మండలంలోని గుండి గ్రామంలో గ్రామస్తులు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా సౌమిత్రి రామానుజాచార్యులు, కండ్లకుంట శ్రీనివాసచార్యులు, నరేష్ కుమార్ ఆచార్యులు, వేద మంత్రాలతో సన్నాయి వాయిద్యాలో వేణుగోపాల స్వామికి కళ్యాణం జరిపించారు. కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు గ్రామ సర్పంచ్ మానస ప్రవీణ్‌లు అందజేశారు. తదనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# మోకాళ్ళపై కూర్చుని భిక్షాటన చేస్తూ వీఆర్ఏల వినూత్న నిరసన



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఇల్లందకుంట గ్రామ రెవెన్యూ సహాయకుల ఐక్య కార్యాచరణ సమితీ చైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో వీఆర్ఏలు మోకాళ్ళపై కూర్చుని పేస్కేల్ జీవో కొరకు భిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్ మాట్లాడుతూ వీఆర్ఏలు దశాబ్ధాలుగా పని చేస్తున్నా కనీసం మహిళా వీఆర్ఏలకి ప్రసూతి సెలవులు మంజూరు కాలేదని పేరుకి పార్ట్‌టైం ఉద్యోగం అయినా 24 గంటలు శ్రమ దోపిడి గురి చేస్తూ కనీసం వీఆర్ఏలకు సర్వీస్ రూల్స్ రూపొందించక పోవడం అన్యాయమని వాపోయారు. కార్యాలయాలలో వీఆర్ఏలు అటెండర్లుగాను, స్వీపర్లుగాను, రికార్డ్ సెక్షన్‌లలో సహాయకులుగా, డ్రైవర్లుగాను, కంప్యూటర్ ఆపరేటర్లుగాను, ధరణి ఆపరేటర్లుగాను, వివిధ సెక్షలన్‌లలో సహాయకులుగాను ఆర్‌డీవో, కలెక్టర్ కార్యాలయాలలో సహాయకులుగాను చేస్తున్నా ప్రభుత్వం గుర్తించక పోవడం బాధాకరమని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు అయిన పేస్కేల్ జీవో, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు, వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, దానికి సంబంధించిన ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని తెలంగాణా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్‌ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు భైరుమల్ల తిరుపతి, ఉపాధ్యక్షులు పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి డి.చంద్రకళ, కార్యదర్శి బి.సంపత్, కోశాధికారి డి.మధుకర్, కె.పోచమ్మ, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు స్వాగత్ ఫంక్షన్ హాల్‌లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండి పాషా, ఉపాద్యాక్షుడు నాగుల శ్యామ్ గౌడ్, పట్టణ ఉపాద్యాక్షులు మఠం వీర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అలిశెట్టి అర్జున్, పెండెం చిన్న గంగాధర్, మహిపాల్, సాగర్, శ్రీధర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల పంపిణీ



**చందుర్తి, ప్రభాతవార్త :** భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం గ్రామ సర్పంచి చిలుక అంజిబాబు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ మోహన్, ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహంకాలమ్మ తల్లికి వెండి కిరీటం అందజేత

**మానకొండూర్,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మహంకాళి అమ్మ ప్రతిష్ఠాపనా ఉత్సవాలలో భాగంగా కీశే డా.బొప్పు రాజమల్లు, కుమారుడు బొప్పు శ్రీహరి, కుటుంబ సభ్యులు మహంకాళమ్మ కు వెండి కిరీటాన్ని సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు చేతుల మీదుగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలాగే పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొప్పు వెంకటాద్రి, బొప్పు శ్రీహరి, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహంకాళి అమ్మ దేవాలయానికి పెద్ద గంటని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, సర్పంచ్ రొడ్డ పృధ్వీరాజ్, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సిఐ కృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయసాధనకు కృషి చేయాలి

### - గొల్లపెల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యం

**గొల్లపెల్లి,ప్రభాతవార్త :** గొల్లపల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన స్వాతంత్ర్య దిన వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి గొల్లపెల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరంలో అమరులైన సమరయోదుల ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని, అదే వారికి అందించే సరైన ఘన నివాళి అని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలని, క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య సూచించారు. స్వాతంత్ర్య దిన వజ్రోత్సవాలలో భాగంగా కళాశాలలో పక్షం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా ఆటల పోటీలు నిర్వహించామని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి చౌటపల్లి తిరపతి, కళాశాల లెక్చరర్లు రేమిడి మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రసాద్, తిరుపతి, బాలరాజు, రాజ్‌కుమార్, శ్రీనివాస్, నాగలక్ష్మి, రాంప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.




# అమిత్‌షా బూట్లు మోయడం సిగ్గుచేటు

### - మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** వివాదాస్పద వాఖ్యలు చేస్తూ నిత్యం ప్రచారం కోసం తహతహలాడే కరీంనగర్ ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అమిత్‌షా బూట్లు మోయం సిగ్గుచేటని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆఖరికి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బూట్లు మోసి కరీంనగర్ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా అగౌరవపరిచారని పేర్కొన్నారు. ఒక గౌరవ ప్రదమైన స్థానంలో ఉండి ఇలాంటి పనులు చేయడం యావత్తు తెలంగాణ పౌరులకే సిగ్గుచేటులా ఉందన్నారు. వెంటనే బండి సంజయ్ చేసింది తప్పు అని ప్రజలకు వివరణ ఇచ్చి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మారుపాకలో చైన్ స్నాచింగ్

### - మహిళ మెడలోంచి బంగారు గొలుసు అపహరణ

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో చైన్‌స్నాచింగ్ జరిగింది. పెద్దమ్మ ఆలయం సమీపంలో ఓ మహిళ మెడలోంచి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి బంగారు ఆభరణాలు దొంగిలించారు. నాంపల్లి గంగవ్వ అనే మహిళ పత్తి చేనుకు వెళ్తుండగా మాస్కు ధరించి వచ్చిన యువకుడు మూడున్నర తులాల బంగారు పుస్తెల గొలుసు చోరీ చేసినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# పట్టించుకోని అధికారులు... స్పందించిన యువకులు..!

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల - పెగడపల్లి మండలాలకు వెళ్ళే దారిలోని మల్యాల బ్లాక్ దగ్గర ఎల్లమ్మ గుడి సమీపంలో ప్రధాన రహదారిపై రెండు నెలలుగా వర్షానికి గుంతలు పడి ప్రయాణానికి వాహనదారులు నరకం చూడగా, ఇదే మార్గంలో వెళ్ళే అధికారులు ఈసమంతమైన పట్టించుకోలేదు. దీంతో మల్యాలకు చెందిన యువకులు స్పందించి తామే గుంతను మరమ్మత్తు చేసిన వైనం ఇది. మల్యాలకు చెందిన దూడం రామాంజనేయులు, తాళ్ళ హరినాథ్, గుండోజు చందు, జగిత్యాల రాజులు సోమవారం సాయంత్రం కంకర, ఇసుక, సిమెంట్‌తో మూడు చోట్ల గుంతలను మరమ్మత్తు చేపట్టారు. అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం వల్లనే తామే స్వయంగా మరమ్మత్తు చేశామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



## విద్యార్థులు విద్యలో నైపుణ్యత సాధించి తల్లి తండ్రుల ఆశయాలు నేరవేర్చాలి

**- పెగడపల్లి ఎస్ఐ కొక్కుల శ్వేత**



**పెగడపల్లి - ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యలో నైపుణ్యత సాధించి తల్లి తండ్రుల కళ నేరవేర్చి , జీవితంలో స్థిరపడాలని ఎస్ఐ కొక్కుల శ్వేత పెర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఫర్‌ద పీపుల్ యూత్ ఫౌండేషన్ అధ్వర్యంలో స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్బంగా ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఉపన్యాసాలలో ఉత్తమ ప్రతిభ కనభరచిన విద్యార్థుల్లో మొదటి బహుమతి నిహారిక, ద్వితీయ బహుమతి అనన్య, మూడవ బహుమతి అక్షితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో మహేంధర్, సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, పర్‌ద పీపుల్ వ్యవస్థాపకులు ఉప్పులేటి నరేష్, అధ్యక్షులు జెరిపోతుల సతీష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌బెల్ట్ ఏరియాలో అప్రకటిత ఎమర్జెన్సీ ?

**- సిఎం రాలేదు... అరెస్టులు జరిగాయి - ఆగని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల రగడ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కోల్‌బెల్ట్ ఏరియాలో అప్రకటితమైన ఎమర్జెన్సీ కొనసాగుతుంది. పోలీసులు అక్రమ అరెస్టులు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గోదావరిఖనికి వస్తున్నాడన్న సమాచారంతో పోలీసులు కొందరిని అక్రమంగా అదుపులోకి తీసుకొని అరెస్టులు నిర్వహించారు. గోదావరిఖని పట్టణంలో కొనసాగిన ఈ అరెస్టులు పరిసర ప్రాంతాల్లోని మండల కేంద్రాలకు, దూర ప్రాంతానికి సదరు నాయకులను తరలించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమారుని వివాహ సింగరేణి స్టేడియం గ్రౌండ్‌లో జరుగుతున్న సందర్భంగా కెసిఆర్ వస్తాడన్న సమాచారంతో ఆర్ఎఫ్‌సిఎల్ కార్మిక నాయకుడు అంబటి నరేష్, ఆయనతోపాటు కొమ్ము రాకేష్, సాగర్, సతీష్ లతోపాటు సిపిఐ నాయకుడు మద్దెల దినేష్‌ను పోలీసులు వేర్వేరుగా నిర్బంధంలోకి తీసుకున్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల అవకతవకలపై ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సంఘానికి నాయకత్వం వహిస్తున్న అంబటి నరేష్‌ను అక్రమంగా రామగుండం సమీపంలోని బసంతనగర్ టోల్ గేట్ వద్ద మొన్న ముందు రోజే అరెస్ట్ నిర్వహించిన్నట్లు ఆయన ఆరోపించారు. జ్వరంతో ఉన్నానని ఎంత వేడుకున్న పోలీసులు తన పట్ల కనికరం చూపలేదని ఆయన వాపోయారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగాల కోసం అనేక మంది వద్ద లక్షల రూపాయల చొప్పున కోట్లాది రూపాయలు వసూలు చేసిన అవినీతిపై సిఎం దృష్టికి తీసుకెళ్తామనే సమాచారంతోనే తమను అక్రమంగా నిర్బంధించి పోలీస్ స్టేషన్‌లో ఉంచారని ఆయన ఆరోపించారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల కోసం న్యాయంగా వారి డబ్బులు వారికి తిరిగి ఇవ్వాలన్నందుకు పోలీసులు తమను వేధించడం, అక్రమంగా అరెస్ట్ చేయడం సరైన చర్య కాదని, ఆయనతోపాటు పలువురు ప్రజాస్వామ్య కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరుతో మోసపోయి ఆర్థికంగా నష్టపోయిన నిరుద్యోగులకు వారి డబ్బులు రిటర్న్ ఇచ్చేందుకు సిఎం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.







**సిపిఐ నాయకుడు మద్దెల దినేష్ అరెస్ట్...:** అలాగే పట్టణంలోని రామగుండం బల్దియాలో కోట్లాది రూపాయల అవినీతి జరుగుతుందని, కాంట్రాక్టుల పేరుతో బినామీలు నడుస్తున్నాయని, నామినేటెడ్ వర్క్‌ల పేరుతో ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారని, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎలాంటి అభివృద్ధి లేదని, సిఎంకు వినతి ఇస్తానన్న సమాచారంతోనే తనను అక్రమంగా అరెస్ట్ చేశారని మద్దెల దినేష్ ఆరోపించారు. అక్రమ అరెస్టులు చేయడం కాదని, దుర్వినియోగం అయిన కోట్లాది రూపాయలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.

**ఎన్టీపీసీ లాఠిఛార్జిపై ఖండన...:** ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులు ఒప ్పందాలు అమలు చేయాలని కార్మికులు నిరసనకు దిగి కోరినందుకు సిఐఎస్ఎఫ్ జవాన్లు అమానుషంగా దాడులు నిర్వహించి లాఠీఛార్జిలు చేసి కార్మికుల తలలు పగల కొట్టారని, ఈ చర్యను కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నాయి. బిజెపి నాయకులు సొమారపు సత్యనారాయణ, గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, సిఐటియు నాయకులు వేల్పుల కుమారస్వామి, ఎన్.బిక్షపతి, ఈ.భూమయ్య, బి.సారయ్య, సిపిఐ నాయకులు కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, మద్దెల దినేష్, ఐఎఫ్‌టియు సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## 24న ఓసి సంఘాల జేఏసీ చలో ప్రగతి భవన్ వాయిదా

**- మంత్రి ఎర్రబెల్లి, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు వినోద్‌కు వినతి**

**- ఓసి సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు**



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** రెడ్డి వైశ్య పేదలకు ఇతర ఓసిలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఓసి సంఘాల జేఏసీ ఆద్వర్యంలో ఈ నెల 24న తలపెట్టిన చలో ప్రగతిభవన్ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని ఓసి సామాజిక సంఘాల సమాఖ్య నాయకులు తెలిపారు. సోమవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని నివాసంలో ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ఆద్వర్యంలో జేఏసి నాయకులతో కలిసారు. ఈ సంధర్బంగా ఓసిలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని అధికార టిఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీల అమలుపై మంత్రి దయాకర్‌రావు, వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి చర్చలు జరిపారు. రెడ్డి వైశ్య పేదలకు ఇతర ఓసి పేదల సంక్షేమానికి ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. త్వరలో సిఎం కెసిఆర్ వద్దకు ఓసి సంఘాల జేఏసి ప్రతినిధి బృందాన్ని వారంలోగా స్వయంగా తీసుకెళ్లి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఓసి సంఘాల జేఏసీ ఆద్వర్యంలో సిఎం కెసిఆర్‌కు రాసిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి దయాకర్‌రావు, వినోద్‌కుమార్‌లకు అందజేసినట్లు పోలాడి రామారావు తెలిపారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ప్రజాప్రతినిధులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో మండల పరిషత్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మానానికి నిధులను మంజూరు చేసిన మంత్రి కేటిఆర్, ఎంపీపీ పడగల మానసలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, ఎంపిటిసి నలువల రేణుక జెలేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొండల్‌రావు, మండల యూత్ అధ్యక్షులు అవధూత మహేందర్, ఫ్యాక్స్ మాజీ చైర్మన్ ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీమారి దేవయ్య, వార్డు సభ్యులు శ్రీకాంత్, బాబు, మల్లేశం, మహేష్, ఆంజనేయులు, కోఆప్షన్ సభ్యులు కమలాకర్‌రావు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

**- జగిత్యాల జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్‌క్టర్ వంశీధర్,**

**- జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్**

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని జగిత్యాల జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్,జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ పేర్కొన్నారు.శ్రీలోక మాత పోచమ్మ తల్లి దేవాలయంలో లోక కళ్యాణార్థం కొరకు నిర్వహిస్తున్న 60వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్,జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి వేడుకల ప్రచార రథాన్ని వారు లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేంధర్,జనగామ గంగాధర్,గాజోజి రాజగోపాల్ చారి,రాఘవ చారి,హరి వడ్లూరి,తుమ్మనపెల్లి సుగుణాకర్,సంగని విద్యాసాగర్.అయిల్ల చంద్ర ప్రకాష్,వైద్య బాల మురళీకృష్ణ,శ్యామ్ సుందర్,ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ పాల్గొన్నారు.

# ఘనంగా రాజా బహదూర్ వెంకట్ రామ్‌రెడ్డి జయంతి వేడుకలు

***తంగళపల్లి, ప్రభాతవార్త :***

తంగళపల్లి, నర్సింహులపల్లి గ్రామాల్లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కొత్వాల్ రాజా బహదూర్ వెంకట్ రామిరెడ్డి 153వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి గొప్ప సంఘ సేవకులు అన్నారు. మనిషికి చదువు చాలా అవసరం అని నమ్మి ఎన్నో బడులకు కళాశాలలకు వసతి గృహాలకు డబ్బును దానం చేసిన మహనీయుడని అన్నారు. పల్లెటూర్ల నుండి హైదరాబాద్ రావడమే కష్టమైనటువంటి రోజుల్లో అబిడ్స్, నారాయణగూడలాంటి ప్రధానమైన ప్రాంతాల్లో విద్యా సంస్థలను వసతి గృహాలను నిర్మించిన మహోతన్నమైన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎడమల బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బెంద్రం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి ధోర్నాల జయరాంరెడ్డి, కోశాధికారి ఆసాని బాల్ లింగారెడ్డి, సహాయ కార్యదర్శి అంకిల్ల దుర్గారెడ్డి, నేరెళ్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బొంగరపు శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు బొగరం జనార్ధన్‌రెడ్డి, సంఘం అధ్యక్షుడు చెక్కపల్లి లింగారెడ్డి, ఉపసర్పంచ్ శేఖర్, ఉపాధ్యక్షుడు పాతూరి మహిపాల్‌రెడ్డి, క్యాషియర్ మెతుకు రాజిరెడ్డి, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత

***తంగళపల్లి, ప్రభాతవార్త :***

తంగళపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో భారత స్వాతంత్ర వజ్రోత్సవ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సర్పంచ్ కొయ్యడ ఎల్లవ్వ నాంపల్లి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. క్రీడల్లో సత్తా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఎస్ఎంసి చైర్మన్ చిలుకపెల్లి రమేష్, వైస్ చైర్మన్ మమత, గ్రామ సర్పంచ్ కొయ్యడ ఎల్లవ్వ, నాంపల్లి, ఎంపీటీసీ కుంటయ్య, కురుమ రాజయ్య, విద్యార్థులు, స్థానిక నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్, మైక్‌సెట్ అందజేత

***తంగళపల్లి, ప్రభాతవార్త :***

స్వాతంత్ర దినోత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామ జడ్పీహైస్కూల్‌లో ఎస్ఎంసి చైర్మన్ కందుకూరి గణేష్‌గౌడ్ అభ్యర్థన మేరకు పాఠశాల విద్యార్థులకు సుమారు 20 వేల రూపాయల విలువ గల సౌండ్ బాక్స్, మైక్ సెట్‌ను డిఆర్ ఫౌండేషన్ సభ్యుడు గాలిపెల్లి బాలకిషన్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సౌండ్ బాక్స్, మైక్‌సెట్ అందజేసిన బాలకిషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శ్రీనివాస్, నర్రా శ్రీనివాస్‌రెడ్డి, కలిమేల శ్రీకాంత్, రెడ్డిబోయ రాజు, నర్ర వినయ్‌రెడ్డి, రమేష్, శ్రీధర్‌రెడ్డి, దుగ్యాని చందు, బండి శ్రీనివాస్, బోడా రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ అధ్యక్షుడిని సన్మానించిన బీసీ సంఘం రాష్ట్ర నాయకులు దుబ్బాక రమేష్

***తంగళపల్లి, ప్రభాతవార్త :***

తంగళపల్లి మండలం జిల్లెల్ల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎరుకాల రమేశ్‌ను రాష్ట్ర బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బాక రమేశ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆటో యూనియన్‌కు సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్రా శ్రీనివాస్‌రెడ్డి, గాలిపెల్లి బాలకిషన్, మచిరెడ్డి రవి, దుబ్బాక శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, బోయ రాజు, బండి శ్రీనివాస్, దుగ్యాని చందు, బోడ రాజు, చింటు, శ్రీధర్, సాయి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్‌ఏల సమ్మెపై సీఎం స్పందించకపోవడం విడ్డూరము

***సంగెం, ఆగష్టు 22, ప్రభాతవార్త***

వీఆర్‌ఏల సమ్మెపై సీఎం, స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని సంగెం మండల వీఆర్‌ఎల సంఘం జాక్ చైర్మన్, ఆకుల ప్రవీణ్ కుమార్, విచారం వ్యక్తం చేవారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్‌ఏలు 29 రోజుల నుంచి చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని గాంధీ, అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం చేపట్టి వీఆర్‌ఏలు నిరసణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీన్ కుమార్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వీఆర్‌ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె నెల రోజులు కావస్తున్న ప్రతి రోజు వార్త పత్రికల్లో వస్తున్న వార్తలతో ముఖ్య మంత్రి స్పందించికపోవడం హాస్యాస్పదంగా ఉందని, వీఆర్‌ఎల పై చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్‌ఏలకు ఇచ్చే కారుణ్య జీవితాలతో, అడవికి కాసిన వెన్నలలా మా కుటుంబ బ్రతుకులు అలాగ, గడుస్తున్నాయని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలనుంచి తప్పుకుంటారేమోనని వీఆర్‌ఏలు భయాందోళనకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తపర్చారు. వీఆర్‌ఏల కుటుంబ జీవన స్థితి గతులను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చి తెలంగాణ రాష్ట్ర వీఆర్‌ఏలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం, జిల్లా కన్వీనర్ జి. నరేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీజుల సత్యదేవ్, మండల వైస్ చైర్మన్, ఎం. వెంకట్రాజ్యం, కన్వీనర్ లక్క సుధాకర్, కొత్తపల్లి శ్రీదేవి, వీఆర్‌ఏలు లింగమ్మ రాధమ్మ, హంస ఇస్తారీ, స్వామి, శ్రీలత, రజిత, లింగము యాకయ్య వేణు నర్సయ్య వివిధ గ్రామాల వీఆర్‌ఏలు, తదితరులు పాల్గొన్నారు.



## మండేపల్లిలో ఘనంగా ముగిసిన వజ్రోత్సవ వేడుకలు

***తంగళపల్లి, ప్రభాతవార్త :***

తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం సర్పంచ్ గణప శివజ్యోతి ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు



ఘనంగా ముగిశాయి. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాజు, కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు శేఖర్, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటికి గిరిజన బిడ్డలు

***గూడూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త***

మండలంలోని రెండు ఉన్నత పాఠశాలల్లో ఎస్ఎస్‌సిలో అత్యధిక మార్కులు సాధించిన గిరిజన బిడ్డలు ఇద్దరికి బాసర ట్రిపుల్ ఐటిలో ప్రవేశం లభించింది. ట్రిపుల్ ఐటికి రా ష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రభుత్వం సోమవారం ప్రకటించిన విశయం తెలిసిందే. ఇందులో గూడూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఇద్దరు విద్యార్థులు కూడా ఉన్నారు. గూడూరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన గుగులోతు ఐశ్వర్య, మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలకు చెందిన దారావత్ నర్సింహులు బాసర ట్రిపుల్‌ఐటికి ఎంపికయ్యారు. వీరద్దరు గత విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సిలో 9.8 జిపిఎ సాధించారు. కాగా తమ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటిలో చోటు దొరకడం పట్ల హెచ్‌ఎంలు స్వరూప, భిక్షపతిలు హర్షం వ్యక్తం చేసారు. ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను మండలానికి చెందిన పలువురు అభినందించారు.

## 26న మండల సర్వసభ్య సమావేశం

***కొత్తగూడ ఆగష్టు 22 ప్రభాతవార్త***

ఈ నెల 26న అనగా శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశమును కొత్తగూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించుటకు నిర్ణయించనైనదని ఎంపీడీఓ భారతి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లా మరియు మండల ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే దనసరి అనసూయ హాజరుకానున్నట్లు అందుకు మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరై గ్రామ సమస్యలపై నివేధికలు ఇవ్వాలని కోరారు. ఈ సర్వసభ్య సమావేశానికి హాజరు కానివారి పేర్లను నమోదు చేసి ఉన్నత పై అధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు.

## ఎల్కతుర్తిలో ఆర్ ఓ అండ్ యువి కూల్‌డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

### -సహకార బ్యాంక్ చైర్మన్ రవీందర్ గౌడ్

***ఎల్కతుర్తి, ఆగష్టు 22, ప్రభాతవార్త***

మండల కేంద్రంలో ఉన్న ది విశాల సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో విశాల కూల్ ఆర్‌ఓ అండ్ యువి డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను దాదాపు రూ. 27లక్షలతో ఐదువేల సామర్థ్యం గల వాటర్ ప్లాంట్‌ను కూలింగ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు బ్యాంక్ చైర్మన్ రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ నెల 24న ప్రారంభోత్సవానికి స్తానిక ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్, కొండూరు రవీందర్ రావు ఎన్‌ఏఎప్సీటీ ఎస్‌సీబిసీఎస్సీ ఏబీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ అలాగే హన్మకొండ బీజేపి చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ హాజరవుతున్నట్లు కేడీసీసీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## వజ్రోత్సవ వేడుకల ముగింపు సభకు వెళ్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభించిన అడిషనల్‌కలెక్టర్

***వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 22, ప్రభాతవార్త***

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 8నుంచి ఆగస్టు 22 వరకు గత 15 రోజుల నుంచి నిర్వహిస్తునటువంటి 75వస్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికరారులు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తునటువంటి వజ్రోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు, ప్రభుత్వంలో ఉన్న ముఖ్యలంతా హాజరయ్యే ఈ కార్యక్రమం హైదరాబాద్‌లో ఎల్బీస్టేడియంలో ముగింపు సమావేశం జరుగుతున్న నేపథ్యంలో హరిత హోటల్ నుంచి నాలుగు ఆర్టీసి బస్సులలో ప్రజాప్రతినిధులు జిల్లా అదికారులు హైదరాబాద్‌కి బయల్దేరారు.

## యాదవ హక్కుల జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా మల్లేష్

**మల్యాల, ప్రభాత వార్త:**
జగిత్యాల జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన కొక్కెర యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం మల్లేష్ యాదవ్‌ను నియమిస్తూ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా కొక్కెర మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటుకు యాదవ కులస్థులు అందరం కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, యాదవ సమస్యల సాధన కోసం పోరాటం చేస్తామని పేర్కొన్నారు.



## సింగిల్‌విండో అధ్యక్షుడు సాగరరావు జన్మదిన వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం పోతారం సింగిల్ విండో చైర్మన్ ఐలనేని సాగర్ రావు



జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సహకార పరపతి సంఘం ఆవరణలో జరిగిన కార్యక్రమాల్లో జన్మదిన కేక్‌ని కత్తిరించి సంబరాలు నిర్వహించారు. జిల్లాలో ఉత్తమ సింగిల్ విండో అవార్డులు సాధించిన సాగర్ రావు కృషిని కొనియాడుతూ, ఈ సందర్భంగా చైర్మన్ సాగర్ రావుకు బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం సర్పంచ్ రాసమల్ల హరీష్, సింగిల్ విండో సీఈవో కంటె గంగాధర్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## మల్యాలలో సోనియా గాంధీ గుడి వద్ద చిరంజీవి బర్త్ డే వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**
కేంద్ర మాజీ మంత్రి, మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదిన వేడుకలను మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహి



ంచారు. ఈ సందర్భంగా బ్లాక్ చౌరస్తాలో గల సోనియా గాంధీ గుడి వద్ద బర్త్ డే కేక్‌ను కత్తిరించి సంబరాలను నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి, వేలమ లక్ష్మారెడ్డి, చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు దూలం రామాంజనేయులు, వార్డు సభ్యులు శనగరం తిరుపతి, నాయకులు రామగురి మురళి, జలంధర్, చందు శ్రీనివాస్, ఇమామ్, తాళ్ళ హరినాథ్, సాయినాథ్ లు పాల్గొన్నారు.

## రామన్నపేట హైస్కూల్‌కు మైక్ సెట్ అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం రామన్నపేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రూ. 6500 విలువ గల మైక్ సెట్‌ను గ్రామానికి చెందిన బాల మురళి విరాళంగా అందజేశారు. కాగా పాఠశాలకు మురళి సహాయం అందించడం పట్ల గ్రామ సర్పంచ్ గడ్డం జలజ, నాయకులు గడ్డం మల్లారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్, రియాజ్, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ కోరుట్ల రవి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## గుడిపేటలో ఘనంగా ముగిసిన వజ్రోత్సవాలు

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం గుడిపేట గ్రామ పంచాయితీలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.



వజ్రోత్సవాల సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అంతేకాకుండా గ్రామ ప్రత్యేక అధికారిగా నియమించబడిన మండల ఇంజనీరింగ్ అధికారి ఇబ్రహీంను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొట్టే హనుమండ్లు, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, పంచాయితీ కార్యదర్శి తేజస్వినితో పాటు వార్డు సభ్యులు, అంగాన్‌వాడీ వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**మల్యాల, ప్రభాత వార్త:**
కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుగాను ఈనెల 24న నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సోమవారం జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ ఒక ప్రకటనలో కోరారు. ప్రముఖ కంపెనీ అపోలో ఫార్మసీలో హైదరాబాద్‌లో ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, అప్రెంటిస్, ఉద్యోగాల భర్తీకి 18 నుండి 28 సంవత్సరాల లోపు గల బిఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన యువతీ, యువకులు తమ ఆధార్ కార్డ్, బయోడేటా విద్యాఅర్హతల సర్టిఫికేట్ల జిరాక్స్ కాపీలతో ఈనెల 24న జగిత్యాల ఐఎంఏ హాల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర ఉదయం 11 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

## ఘనంగా భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలు

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం హరిపురం గ్రామంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల



ముగింపు సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంతో మంది అమరుల ఫలితమే ఈ దేశం స్వాతంత్ర్యం అని, ప్రజలు స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల చంద్రయ్య, మాకోటి ఓదెల, గుండేటి వెంకయ్య, పోచమల్లు, శంకరయ్య, కనకయ్య, రాజయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో పెద్దమ్మ గుడి దర్వాజ స్థాపన

**భీమదేవరపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త**
మేజర్ గ్రామ పంచాయితీ ముల్కనూర్‌లో ముదిరాజ్‌కులస్తులు పెద్దమ్మ గుడి దర్వాజ ప్రతిష్టాపన చేశారు. సోమవారం పెద్దమ్మ గుడి వేద పండితుల మంత్రాలతో దర్వాజా ప్రతిష్టాపన కార్యక్రమంలో అధ్యక్షులు దొంతరవేణి శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సుమారు రూ. 60 లక్షల వ్యయంతో పెద్దమ్మ గుడి నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి అధికారులు సిద్ధం

**తిమ్మాపూర్,ప్రభాతవార్త :**
కరీంనగర్ జిల్ల తిమ్మాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి అధికారులు సిద్ధమయ్యారు. తిమ్మాపూర్



గ్రామానికి చెందిన 50మంది లబ్ధిదారులను లాటరీ పద్ధతి ద్వారా కరీంనగర్ ఆర్డీఓ ఆనంద్ కుమార్, స్థానిక తహసీల్దార్ కనుకయ్యల సమక్షంలో ఎంపిక చేశారు. త్వరలో ఎంపికైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేస్తామని..ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దుంద్ర నీలమ్మ రాజయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు ఇనుకొండ జితేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ఎంపిటీసీ వేల్పుల మమత, లబ్ధిదారులు ఉన్నారు.

## హమాలీల సంక్షేమానికి సమగ్రచట్టం తేవాలి

**తొర్రూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త**
హమాలీ కార్మికుల సంక్షేమం కోసం కే ంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చట్టాలు చేయాలని ఇఫ్టు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేసారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంతో పాటు వారికి పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 4న



జరగనున్న హమాలీ ఫెడరేషన్ మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా సోమవారం తొర్రూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అనేక రకాల వస్తువులను ఎగుమతి, దిగుమతులు చేస్తున్న హమాలీ కార్మికులకు ఫెడరేషన్ ఏర్పాటుకై ఉద్యమించాలన్నారు. హమాలీ కార్మికుల మహాసభలకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు తొర్రూరు ఏరియా కమిటి ఉపాధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య, మిల్లు డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు రామూర్తి, రవీందర్‌రెడ్డి, శివ, రమేష్, రాకేష్ పాల్గొన్నారు.

## కాకతీయ కాలువలో విద్యార్థి గల్లంతు

**తిమ్మాపూర్,ప్రభాతవార్త :**
దిగువ మానేరు జలాశయం కాకతీయ కాలువలో ఎంబీఏ విద్యార్థి సోమవారం గల్లంతయ్యాడు. ఎల్ఎండీ పోలీసుల కథనం ప్రకారం...రాజన్న సిరిసిల్ల జిల్ల కేంద్రానికి చెందిన ప్రణయ్ రాజు(23) తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి సోమవారం సరదాగా కాలువ వద్దకు వచ్చాడు. కాలువలో దిగి స్నానం చేసేందుకు యత్నించగా, ప్రమాదవశాత్తూ జారిపడ్డాడు. కాపాడమని స్నేహితులను కోరాడు. అయితే వారికి కూడా ఈత రాకపోవడంతో భయంతో కాపాడలేకపోయారు. దీంతో వారు చూస్తుండగానే ప్రణయ్ గల్లంతయ్యాడు. వెంటనే స్థానికులు ఎల్ఎండీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు కాలువ వద్దకు చేరుకుని ఫైర్ సిబ్బందిని రప్పించారు. రాత్రి వరకు గాలించిన ఆచూకీ దొరకలేదు.

# మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన

జైనథ్, ప్రభాతవార్త



జిల్లా మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న ఆధ్వర్యంలో జైనథ్ మండల మాల సంక్షేమ సంఘం సోమవారం ఎస్సీ, ఎస్టీల మీద జరుగుతున్నటువంటి దాడులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. గత నెలలో 28 తారీకు బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ మీద రిజిస్టర్ అయినటువంటి ఎస్సీ, ఎస్టీ కేసులో మరి డీఎస్పీ విచారణ పేరుతోనే చాలా కాలయాపన చేస్తున్నారన్నారు. సంబంధిత దోషులు ఎవరైతే ఉన్నారో వారిపై చర్యలు తీసుకోవాలని, తుల శ్రీనివాస్‌రావు వెంటనే అరెస్ట్ చేయాలని చెప్పినా విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నటువంటి డీఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం జైనథ్ మండల అధ్యక్షులు దేవుళ్ల సంజీవ్, ఉపాధ్యక్షులుగా దాసరి ప్రభాకర్, చిలుక చిన్నాన్న, కారం కార్తీక్, మల్లేపల్లి అడెల్లు, కాష్ము బీమ్‌రావ్, చిలుక దయాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి బాబాన్న, కార్యవర్గ సభ్యులైన సాయిబాబా, బండి సుభాష్, అయితే పోచన్న, సత్యనారాయణ, హర్షదేవదాస్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా మరుగుదొడ్డి నిర్మాణం కోసం వినతి

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రానికి వారసంతకు వచ్చే ప్రజలకు మలవిసర్జన చేయడానికి మరుగుదొడ్డి లేక బహిరంగా ప్రదేశాల్లో మలవిసర్జన్ చేస్తున్నారని ఆదివాసీ విద్యార్థి సంఘం సభ్యులు తెలిపారు. స్వచ్ఛభారత్ నిర్మాణం కోసం ఆదివాసీ విద్యార్థి సంఘం ముందుకు వచ్చిందని, వెంటనే మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్డి నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు సిడాం నాగోరావ్, గౌరవాధ్యక్షులు పెందూర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



## పత్తి, సోయా పంటలపై రైతులకు అవగాహన

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కుప్టి గ్రామంలో బోథ్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. శ్రీధర్ స్వామి పత్తి, సోయా పంటలను పరిశీలించారు. పత్తి పంటలో అక్కడక్కడ గులాబీ పురుగు సోకడం జరిగిందన్నారు. నివారణకు ప్రోపెనోఫస్, వేప నూనె కలిపి పిచికారి చేయాలని చెప్పారు. రసం తీర్చే పురుగుల నివారణ కోసం మోనోక్రోటో ఫస్ లేదా ఈమిడ క్లో ఫీడ్ పిచికారి చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి భాస్కర్ ఏఈఓ సాయి కీర్తన, రైతులు పాల్గొన్నారు.

## జరశంకర్ దర్శనానికి తరలివచ్చిన భక్తులు

ముధోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్‌లోని పురాతన ఆలయమైన జరశంకరుని దర్శనానికి భక్తులు శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహాలక్ష్మి వీధి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్నదానం నిర్వహించారు. అన్న ప్రసాదం స్వీకరించడానికి స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల భక్తులు తరలివచ్చారు. భక్తులు అధికం రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.



## ట్రిబుల్ ఐటికి ఎంపికైన ఆష్ట విద్యార్థులు

ముధోల్,ప్రభాతవార్త

ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటి కి ఎంపికయ్యారు. సోమవారం విడుదల చేసిన జామితాలో ఉన్నత పాఠశాలకు చెందిన అంకిత, వంశీ అనే విద్యార్థులు ఎంపికైనట్లు ప్రదానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్ రావు తెలిపారు. అంకిత అనే విద్యార్థినికి పదవ తరగతిలో 10/10 జిపిఏ, సిరిమల వంశీ 10/9,8 జిపిఏ సాధించి ఉత్తీర్ణులయ్యారు. దీంతో ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.





# ఏఐటీయూసీ కరపత్రాల విడుదల

నేరడిగొండ, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని ఆదిలాబాద్ జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కుంటాల రాములు ముఖ్యఅతిథిగా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ఏఐటీయూసీ కరపత్రాలను విడుదల చేశారు. అంతేకాకుండా ఈనెల 28న ఏఐటీయూసీ మహాసభను కార్మికులందరూ కలిసికట్టుగా ఒక్కటై విజయవంతం చేయాలని కోరారు. అంతేకాకుండా నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా సెక్రటరీ కల్లేపల్లి గంగయ్య, కార్యదర్శి గంగాధర్, కోశాధికారి భూమేష్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త



## వీఆర్ఏ జేఏసి ఆధ్వర్యంలో ర్యాలీ

ముధోల్,ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి కోరుతూ మండల కేంద్రమైన ముధోల్‌లో సోమవారం వీఆర్ఏలు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు వరగంటి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల ఉపాధ్యాక్షుడు గంగాదర్, కార్యదర్శి షేక్ అమిర్, వీఆర్ఏలు సాయినాథ్, సాయన్న, ధమ్మ మిత్ర, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై నిరసన తెలిపిన వీఆర్ఏలు

లోకేశ్వరం, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చి సమస్యలు పరిష్కరంచాలని మండల గ్రామ సేవకులు (వీఆర్ఏలు) నిరవధిక సమ్మె బాట పట్టిన సంగతి తెలిసిందే కాగా 29వ రోజైన సోమవారం నాడు సమ్మె శిబిరం వద్ద రోడ్లపై కేసిఆర్ ప్రభుత్వానికి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు మల్కాపురం గంగన్న, జిల్లా కోకన్వీనర్ జలంధర్, జనరల్ సెక్రటరి సాయన్న, ఆయా గ్రామాల వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుల్ఐటి విద్యార్థుల ఎంపిక జాబితా విడుదల

ముధోల్,ప్రభాతవార్త

బాసర ట్రిబుల్ ఐటి విద్యార్థుల జాబితాను ఓమవారం యూనివర్సిటి క్యాంపస్‌లో విసి వెంకటరమణ, డైరెక్టర్ సతీష్‌తో కలిసి విడుదల చేశారు. 2022-23 విద్యా సంవత్సరానికి గాను ఎంపికైన విద్యార్థుల జామితాను విడుదల చేసినట్లు తెలిపారు. మొత్తం 33005 దరఖాస్తులలో మొదటి విడత 1404 మంది విద్యార్థులు ఎంపిక కాగా ఎక్కువ శాతం బాలికలకు 73 శాతం, బాలురకు 27 శాతం సీట్లు కేటాయించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 99శాతం సీట్లు సాధించారు. అత్యధికంగా సిద్దిపేట జిల్లాకు 212 సీట్లు, అత్యల్పంగా మహబూబ్‌గర్ జిల్లాకు 6 సీట్లు కేటాయించారు. ఎంపికైన విద్యార్థులకు ఈసెల 28 నుండి 30 వరకు యూనివర్సిటి క్యాంపస్‌లో కౌన్సిలింగన నిర్వహిస్తామని వెల్లడించారు.



# ఘనంగా హజ్రత్ బాబా తాజోద్దీన్ సందల్ ఉత్సవాలు





కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలో హజరత్ తాజోద్దీన్ బాబా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హజ్‌రత్ బాబా తాజోద్దీన్ సందల్ ఉత్సవాలను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తాజ్‌నగర్ కాలనీ లారీ చౌరస్తా వద్ద పెద్ద సంఖ్యలో ముస్లీం సోదరులు చేరుకుని హజ్‌రత్ బాబా తాజోద్దీన్ నాగ్‌పూర్ సందల్‌ను ముస్లీం మతపెద్దలు ప్రారంభించారు.ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో చాదన్‌ను ఏర్పాటు చేసి లారీ చౌరస్తా నుండి పలు వీధులలో నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో నాగ్‌పూర్ నుండి తీసుకువచ్చిన గుర్రాల నృత్యాలు, కర్రసాముల విన్యాసాలు పలువురికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముస్లీం మతపెద్దలు, ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, టౌన్ ఎస్‌హెచ్‌ఓ రవీందర్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.



## ఇస్కాన్ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని డిగ్రీ కళాశాలలో సోమవారం ఇస్కాన్ (అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం) ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి నియంత్రణప ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం మాట్లాడుతూ ఇస్కాన్ సంస్థ ఆధ్వరనంయలో జరిగే ఈ ఉపన్యాస పోటీలు ముందుగా కళాశాల స్థాయిలో అనంతరం యూనివర్సింటి రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని ఇందులో గెలుపొందిన విద్యార్థులకు లాప్‌టాప్‌లతో పాటు సర్టిఫికెట్లు ఇక్సాన్ సంస్థ వారిచే అందించడం జరుగుతుందని తెలిపారు. కళాశాల స్థాయిలో కె. ప్రమోద్ విజేతగా నిలిచి యూనివర్సిటి స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.




## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

ఆదిలాబాద్, ప్రభాతవార్త

స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ జె. కృష్ణమూర్తి, సీపీఎస్ సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బృందం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని భ్యాగనగర్ ఏరియాలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందింది. ఈమేరకు పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. ఆరుగురు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.5560 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ దాడిలో స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది జె. రుక్మారెడ్డి, ఎం. కోటేశ్వర్‌రారావు, చిందం దేవిదాస్ పాల్గొన్నారు.

## ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ మాస చివరి రోజు సోమవారం పురస్కరించుకుని ఆలయ అర్చకులు సంతోష్ శర్మ, నరహరి శర్మల ఆధ్వర్యంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి స్వామివారికి రుద్రాభిషేకం చేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇందారంపు రాజేశ్వర్‌రావు, పుల్లయ్య, గజ్జివాసుదేవ్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రతీ మొక్కను సంరక్షించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని జడ్పిటిసి ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలేష్ గుడి వజ్రోత్సవాల్లో భాగంగా ప్రారంభించిన వన మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రతీ ఒక్కరు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శశికళ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు,నోటు పుస్తకాల పంపిణి

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండలంలోని కమ్మర్‌గాం,గుండెపల్లి ప్రాథమిక పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు సతీష్ వారి బృందం పాఠశాలలోని 70 మంది విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్సిల్‌లు, కంపాక్స్ బాక్కులు, పెన్నులు అందజేశారు. మారుమూల గ్రామంలో విద్యాభివృద్ధికి కృషిచేయడమే మా లక్ష్యమని సంస్థ ప్రతినిధి సతీష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్, పీఆర్‌టియూ మండల అధ్యక్షుడు యాదగిరి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు జాఫర్, ఉదయ్‌కుమార్,శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్‌లు, కమ్మర్‌గాం ఉప సర్పంచ్ పాల్గొన్నారు.



## ఆన్‌లైన్‌లో పంటల నమోదు

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పంటలను సర్వే చేస్తు ఏఈఓ లావణ్య ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం రాజన్న పాల్గొని రైతులు ఆన్‌లైన్‌లో పంట నమోదు చేసుకుంటేనే ఎక్కడైనా అమ్ముకోవడానికి అనుమతి ఉంటుందని ప్రతీ రైతు ఆన్‌లైన్‌లో పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

## నీటికుంటలో పడి మతిస్థిమితం లేని మహిళ మృతి

బెజ్జూర్,ప్రభాతవార్త



బెజ్జూర్ మండలంలోని మొగవెల్లి గ్రామానికి చెందిన పొర్తెటి బ్రహ్మదేవి(35) అనే మతిస్థిమితం లేని వివాహిత మహిళ సోమవారం గ్రామ సమీపంలోని చికెన్‌కుంటలో పడి మృతిచెందినట్లు మృతిరాలి భర్త దస్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పిల్లలు ముగ్గురు తల్లిని కోల్పోవడంతో కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగింది. విషయాన్ని తెలుసుకున్న స్థానిక టీఆర్ఎస్ నాయకులు జడ్పిటిసి పంద్రం పుష్పలత, కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సకారాం, మొగవెల్లి, సుస్మీర్,సోమిని గ్రామాల సర్పంచ్‌లు మృతురాలి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించారు.

# పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన

**- అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాపునగర్, రావుల వాడ, బజార్‌వాడీ గ్రామాల్లో సోమవారం అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి కాలి నడకన తిరుగుతూ పట్టణ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్లపై చెత్త వేయకూడదని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై కూడా ఉందని, ప్రజల సహకారం లేకుంటే పట్టణ పరిశుభ్రత సాధ్యం కాదని అన్నారు. ప్రతీ ఒక్కరు చెత్తను చెత్త వాహనంలోనే వేయాలని సూచించారు. పలుచోట్ల ఇండ్ల ముందు చెత్త , డ్రైనేజీలలో వివిధ వస్తువులు పడేసి ఉండడంతో వాటిని పరిశీలించి ఇలాగే ఉంటే ఆయా ఇంటి యజమానులకు అపరాద రుసుము వేస్తామని హెచ్చరించారు. అయినప్పటికి మారనట్లయితే విద్యుత్ కనెక్షన్ తొలగించడం జరుగుతుందని తెలిపారు. చెత్త వాహనాలు ప్రతీ రోజు వస్తాయని, ఎవరు కూడా చెత్త రోడ్లపై వేయకూడదని, ప్రతీ నెల ఒక్కో ఇంటికి రూ. 30 చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వంశీకృష్ణ, రవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకలు

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి. లక్ష్మినర్సింహం మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా గత 10 రోజులుగా కళాశాలలో నిర్వహించిన క్రీడా , సాంస్కృతి పోటీల విజేతలకు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు.

### గవర్నర్ ద్వారా బహుమతి పొందిన విద్యార్థికి సన్మానం..

స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రతిభ చాటి ఇటీవల రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బహుమతి పొందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి చాప్లె బికారును కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజు, రాజేశ్వర్, దేవేందర్, డాక్టర్ టేమాజి, కావ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దత్తాత్రేయ పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వజ్రోత్సవ ముగింపు వేడుకుల

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ ముగింపు వేడుకలను సోమవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ తిరుపతి, అధ్యాపకులు బహుమతులు ప్రధానం చేశ్వారు. ఈ కార్యక్రమంలో జయంతి, అశోక్, ఎన్ఎస్ఎస్ పీఓ రవి, మునవర్, మన్మోహన్, రాజ్యలక్ష్మి, ప్రసాద్, జోష్న దివ్య, నర్సయ్య, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## సోయబుల్లాఖాన్ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలి

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్టు సోయబుల్లాఖాన్ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సోయబుల్లాఖాన్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అక్రిడిటేషన్ కమిటి సభ్యుడు ప్రకాష్‌గౌడ్, జర్నలిస్టులు హన్నన్, రమేష్, సురేష్‌చారి, శ్రీనివాస్, నితేష్, జానకిరాం, సయ్యద్ సోజర్, రాజ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.





## నేడు విద్యాసంస్థల బంద్

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

రాజస్థాన్‌లో దళిత విద్యార్థినిని కొట్టి చంపినందుకు నిరసనగా మంగళవారం విద్యాసంస్థల బంద్ చేయాలని ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యాక్షుడు కేశవరావు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ప్రైవేటు విద్యా సంస్థల జిల్లా అధ్యక్షుడు పెద్దపెల్లి కిషన్‌రావు, విద్యా సంస్థల రాష్ట్ర నాయకుడు దేవభూషణంకు విద్యా సంస్థలు బంద్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిని విచక్షణ రహితంగా కొట్టి చంపినందుకు అతనికి శిక్ష పడే విధంగా మద్దతు తెలపాలని కోరారు. జిల్లాలోని విద్యాసంస్థల యాజమాన్యాలు మానవతాదృక్పథంలో బంద్‌కు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ విద్యార్థి సమైఖ్య మండల నాయకుడు ప్రసాద్ ఉన్నారు

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ

* ఉపాధ్యాయుల పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఎంపిపి ఆగ్రహం
* పనితీరు మార్చుకోవాలని సూచన

చింతలమానేపల్లి, ప్రభాతవార్త

మండలంలోని దిందా, కొత్తగూడ(దిందా-డి), కర్జెల్లి, దిందా అంగన్‌వాడీ పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని కేజిబివిని ఎంపిపి డుబ్బుల నానయ్య, ఎంపిడిఓ మహేందర్ సోమవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. కేజిబివిలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని చాలా ఉపాద్యాయులు సక్రమంగా పాఠవాలలకు హాజరుకాకపోవడంతో పిల్లలు చదువులకు దూరం అవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ కోసం పాటు పడుతుంటే ఉపాధ్యాయులు మాత్రం గైర్హాజరవుతూ విద్యార్థులకు నష్టం చేస్తున్నారన్నారని అన్నారు. దిందాలోని కొత్తగూడ పాఠశాలలో పాఠశాలకు తాళం వేసి వరండాలోనే విద్యార్థులకు ఉపాధ్యాయుడు పాఠాలు బోధించడంతో ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని ఎంపిపి సూచించారు. వీరి వెంట టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డుబ్బుల వెంకయ్య ఉన్నారు.



## పులిదాడిలో ఆవు మృతి

దహెగాం, ప్రభాతవార్త



మండలంలోని గిరవెల్లి గ్రామానికి చెందిన రౌతు బుచ్చయ్య అనే రైతు ఆవును ఆదివారం సాయంత్రం గ్రామ సమీపంలో పులిదాడిచేసి చంపినట్లు బాధితుడు తెలిపాడు. మృతిచెందిన ఆవు విలువ సుమారు రూ. 25వేలు ఉంటుందని తనకు నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. పులి గ్రామ సమీపంలో సంచరించడంతో ఆ గ్రామం, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, పులి బారి నుండి తమను రక్షించాలని గ్రామస్థులు అటవీ అధికారులను కోరారు.



## ఎంపిపిఎస్ చింతగూడ పాఠశాలకు విద్యావాలంటరీ ఏర్పాటు

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని ఎంపిపిఎస్ చింతగూడ పాఠశాలలో సోమవారం చింతగూడ కోయవాగు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జాడి శివరాం తాత్కాలికంగా విద్యావాలంటరీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాడి శివరాం మాట్లాడుతూ పాఠశాలలోఉపాధ్యాయుల కొరత ఉన్నందున విద్యార్థుల చదువుకు ఆటంకం కల్గకుండా ఉండేందుకు విద్యాభివృద్ధి కోసం తన సొంత నిధులతో ఈ విద్యా సంవత్సరానికి గాను లెండుగురె కవితను విద్యావాలంటరీగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం తరపున సహాయ సహకారాలు అందించేందుకు కృషిచేస్తామని అన్నారు. విద్యావాలంటరిని నియమించి విద్యాభివృద్ధికి తన వంతుగా కృషిచేసిన జాడి వివరాంకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, నాగమణి, స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త



కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ బలగల గ్రామంలో సోమవారం సినీ నటుడు మెగస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలను చిరంజీవి ఫ్యాన్స్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఈర్ల సునిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకుని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తిరుపతి, చిరంజీవి అభిమానులు ప్రభాకర్, పోతుల కళ్యాణ్, శెట్టి రాజేష్, సిద్ధార్థ్, దారబాపు, రామిల్ల స్వామి, ఆనంద్, చిన్ని, రాగుల రాజేష్, అచల్, అక్షయ్, చంద్రయ్య, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు
# సాధించిన విద్యార్థికి సన్మానం

**నర్సంపేట, ఆగస్టు 22,ప్రభాతవార్త**

పట్టణంలోని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ చెల్లెలు కొడుకు (మేనల్లుడు) అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన గుగ్గిళ్ల ప్రణయ్ తెలంగాణా ఈసెట్ 2022 లో ఈఈఈ విభాగ ంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సందర భ్ంగా స్వయంకృషి సంస్థ కార్యాలయంలో శాలువాతో ప్రణయ్‌ని



ప్రభాకర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్టేట్ ర్యాంకర్ ప్రణయ్ మాట్లాడుతూ తన ఈ విజయానికి తల్లిదండ్రులు, ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉపాధ్యాయుల, సాయి మేధా కోచింగ్ సెటర్‌ల ప్రోత్సాహం ఎంతో దోహద పడినదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్వయం కృషి సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్, ప్రణయ్ తల్లిదండ్రులు గుగ్గిళ్ల రాజశ్రీ, శ్రీనివాస్, సోదరి కీర్తి శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వెంకటేశ్వర్లు మరణం
# ఉద్యమానికి తీరని లోటు

**నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

సిపిఐ రాష్ట్ర మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు మరణ ం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు.సిద్ధి వెంకటేశ్వర్లు ఆదివారం సాయంత్రం 5 గంటలకు అనారోగ్యంతో హైదరాబాద్‌లో మరణించారు.కమ్యూనిస్టు ఉద్యమంలో విద్యార్థి దశ నుండే ఉద్యమాలు నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఖమ్మం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడు పర్యాయాలు పని చేసి ఉమ్మడి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పని చేసి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐని నిర్మాణం చేస్తూ దోపిడి లేని సమాజం నిర్మించాలని కమ్యూనిస్టు సిద్దాంతాలకు కట్టుబడి నిస్వార్థంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజల్ని చైతన్య పరిచే ప్రజా పోరాటాల్లో ముందుండి పోరాడిన నాయకుడు సిద్ధి వెంకటేశ్వర్లు అలాంటి నాయకుడి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆయన బాటలోనే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నడవాలని పంజాల రమేష్ అన్నారు. సోమవారం అంబేద్కర్ సెంటర్లో సిద్ధి వెంకటేశ్వర్లు ఫోటోకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాల కవిత, సిపిఐ నాయకులు మమత, ఎస్ కే భాష, సరోజన, వీరు సందీప్, సారమ్మ పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ
# నిర్మాణానికి భూమి పూజ

**నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం నాగారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ జల్లె సుదర్శన్, ఉపసర్పంచ్ అటికె సుభద్ర, తెరాస గ్రామ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి శ్యామ్‌రెడ్డి, వార్డు మెంబర్లు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, రైతులు గ్రామ పెద్ద సమక్షంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ మంజూరికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ముగిసిన వజ్రోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవ వేడుకలు మండలంలో సోమవారం ఎంతో వైభవంగా ముగిసాయి ఈ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులంతా జాతీయ జెండాలు చేబూని 75వ అంకెల్లో కూర్చొని అలరించారు. వీటిని చూసిన తొటి గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సంస్కృతిక క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ ఉపాధ్యాయులు రమణారావు, శ్రీనివాస్, బాలాజి రావు, ఉదయ్‌కుమార్, రవికుమార్, మాధవి, సుందర్, మురళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో 15 రోజుల పాటు కొనసాగిన వజ్రోత్సవ వేడుకలు వైభవంగా ముగిసాయి, కాగా ప్రతిభ చాటుకున్న విద్యార్థినీలకు మాజీ జడ్పిటిసి రాంరెడ్డితో పాటు ఏపివో చేతుల మీదుగా సర్టిఫికెట్లను పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక అమీనాబాద్‌లోని మోడల్ పాఠశాలలో ఈ వేడుకలు ఘనంగా ముగిసాయి. గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ ముఖ్య అతిథిగా పాల్గనగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు శృతి, భవాణి, రాజ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏలు నిరవధిక సమ్మె సోమవారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 29 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దపల్లి రాజు, పర్లపల్లి



రవీందర్, గై. నాగరాజు, మురళి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రవ్యాప్త జూనియర్ కళాశాలల బందును విజయవంతం చేయండి



**నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ తేజావత్ శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం చర్యలు తీసుకోవడ ం నిర్లక్ష్యం వహిస్తుంది.గత 8 సంవత్సరాల నుండి కార్పొరేట్ శక్తులు తెలంగాణ వ్యాప్తంగా విస్మరిస్తు ప్రభుత్వ అనుమతులు లేకుండా మార్గదర్శకాలను విస్మరిస్తూ అక్రమంగా సంస్థలు నిర్వహిస్తున్న ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోవడ ం లేదని ఇంటర్ కళాశాలల అనుమతి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిబంధన ఉల్లంఘిస్తూ తీవ్రమైన ఘటనలు మినహాయిస్తూ విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కళాశాలలను సీజ్ చేసి కఠినంగా వివరించాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలకు అనుబంధంగా హాస్టల్ నిర్వహిస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న కళాశాలలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలి.కార్పొరేట్ శక్తుల ఆగాడాలను అరికట్టాలి అధిక ఫీజులు నియంత్రించేలా ప్రభుత్వం ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జల దేవేందర్, కార్యకర్తలు రాజు, రోహిత్, రమేష్, అఖిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయలి....

ఆరగస్టు 23న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజా ప్రదర్శన నిరసన ర్యాలీ ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్ నుండి మున్సిపాలిటీ కార్యాలయం మీదుగా అంగడి బజార్ అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితరన్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, ఎంఎస్పి నియోజకవర్గ ఇంచార్జి అందె రవి, మునిగ యాకోబు, వేలు ృగొండ రాజు, పూల శ్రీధర్, ముద్రబోయిన సాంబయ్య, కర్ణకంటి రాజన్న, గుగ్గిళ్ల రాజశేఖర్, సదయ్య, గడ్డం వేణు, దామెర సుధాకర్, మాతంగి బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి



**దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కీటక జెనిత వ్యాదుల నివారణ అధికారి డాక్టర్ మధుసుదన్ అన్నారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏఎన్ఎంలకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ చికెన్‌గున్యా, మలేరియా, టీబీ, బోదెకాలు వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వ్యాదులను సర్వే చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో వ్యాదులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికుమార్, హెచ్ఈవో సాంబయ్య, సీహెచ్‌వో మేరి, సూపర్‌వైజర్ రవీందర్, ఏఎన్ఎంలు అరుణ, సరస్వతి పాల్గొన్నారు.

## సీనియర్ మేట్లకు అవకాశం కల్పించాలి

**చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న సీనియర్ మేట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లుగా అవకాశం కల్పించాలని పలువురు మేట్లు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏపివో అరుణకు వినతిపత్రం అదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనుల నిర్వాహణలో తాము ఎంతో కీలక బాధ్యలు నెరవేర్చామన్నారు. ఇందుకు గాను ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన కొత్త గ్రామపంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే సస్పెండ్ అయిన, మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల ఖాళీలు మేట్లతోనే భర్తీ చేయాలని పేర్కొన్నారు. తమ యొక్క పనితీరును గుర్తించి ప్రభుత్వం మానవత దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో స్వామి, నవత, మౌలాన, శేఖర్, శ్రీనివాస్, ఉన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి త్వరగా పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్లు జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి జిల్లా కేంద్రానికి వచ్చి తమ సమస్యలను ధరఖాస్తుల రూపంలో సమర్పిస్తారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ శాఖకు 81, కరీంనగర్ మున్సిపాలిటీకి 14, తహసీల్దార్ రూరల్‌కు 12 మంది, ఇతర శాఖల నుంచి 157 ధరఖాస్తులను స్వీకరించారు. అట్టి ధరఖాస్తులను వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరించి సంబంధిత ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, ఎల్‌డీఎం ఆంజనేయులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజమనోహర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఏవో నారాయణ, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వజ్రోత్సవ ముగింపు వేడుకలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని లాల్ బహుదూర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ హాజరయ్యారు. పెద్దపల్లి నుంచి సోమవారం 5 బస్సుల్లో జిల్లా నుంచి దాదాపు 200 మంది పైగా జడ్పిటిసిలు, ఎంపిపిలు, రైతు బంధ/ సమితి సమన్వయ కర్తలు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, ఆ లయ కమిటీ చైర్మన్‌లు, జిల్లా అధికారులుఈ కార్యక్రమానికి వెళ్లారు.

# ప్రజాదివస్‌కు 8 ఫిర్యాదులు

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం 11 గంటల నుండి 2 గంటల వరకు జరిగిన ప్రజాదివస్‌లో అదనపు ఏఎస్పీ చంద్రయ్య ప్రజల నుండి 8 ఫిర్యాదులు తీసుకున్నారు. బాధితులకు న్యాయం చేయడానికి ప్రజాదివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అదనపు ఎస్పీ అన్నారు. సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్‌లో 8 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సంందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్ పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఎస్‌హెచ్‌వోలను ఆదేశించినట్లు తెలిపారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. భూమిని నమోదు చేయాలని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని పరిష్కరాలు చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలపై ప్రజలు



మా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చున్నారు. సివిల్ తగాదాల్లో ఏ అధికారి కూడా తలదూర్చకూడదని, ఏ అధికారి అయినా సివిల్ తగాదాల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని అదనపు ఎస్పీ తెలిపారు.

# మానవత్వం చాటుకున్న శ్రీ సత్యసాయి సేవాసమితి

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** నంచర్ల కేంద్రంగా నడుస్తున్న శ్రీరామ ఛారిటేబుల్ ట్రస్ట్ విన్నపం మేరకు జగిత్యాల జిల్లాలోని శ్రీ సత్యసాయి అభయహస్తం సేవాసమితి మానవత్వంను పరిమలింప జేశారు.నంచర్ల గ్రామానికి చెందిన తల్లిలేని మూగ పశ్చిమెట్ల రజితకు 11500రూలు విలువ గల పుస్తె మట్టెలు,పెళ్లి చీర,తాంబులం, బిందె, చాప,మాణిక్యాలు,50కెజి బియ్యం,2500రూ ఎలగందుల సుధాకర్, రాజశ్రీ శ్రీనివాస్,ముత్యపు లక్ష్మి నారాయణ,పాలైపు భూమేష్, రేగొండ సతీష్ అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చేపూరి లక్ష్మణ్ గౌడ్,ట్రస్ట్ బాద్యులు పోచంపల్లి కొమురయ్య,బలిజపల్లి భూమయ్య,నంచర్ల గ్రామస్థులు రంగు ప్రభాకర్ గౌడ్ పాల్గొని సత్యసాయి సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.



# డప్పు కళాకారులకు రూ.10వేలు నగదు అందజేత

**- బీజేపీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు**



**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూర్ మండల కేంద్రంలో డప్పు కళాకారులకు సామగ్రికి రూ.10వేల రూపాయల నగదు ను బీజేపీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జీ గడ్డం నాగరాజు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం నాగరాజు మాట్లాడుతూ...గ్రామాల్లో ని డప్పు కళాకారులను గుర్తించడంలో రాష్ట్రప్రభుత్వం విఫలం చెందిందన్నారు. డప్పు కళాకారులకు ప్రోత్సాహంగా తనవంతు ఆర్థిక సహాయం అందజేసినట్లు గడ్డం నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొన్నకుల శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, నందగిరి బలరాం, ఐటీ సెల్ కన్వీనర్ కొండ్ర సరేష్, కొండ్ర వెంకట్ స్వామి, కందుకూరి ముకుందం, మొదుంపెల్లి బాలు, ఎడెల్లి నాగరాజులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 26 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో భూసమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందించి పరిష్కారం చేయాలని అన్నారు.ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను క్షుణంగా పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్‌డివో లీలా అధికారులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాబితాలో చేర్చాలి

**- జిల్లా కలెక్టరుకు వినతి పత్రం**

**- వాల్మీకి బోయ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ**

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలోని కలెక్టరు కార్యాలయం ముందు వాల్మీకి బోయ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు మహాదర్న కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి బోయ సంఘ నాయకులు మాట్లాడుతూ వాల్మీకి బోయ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు ఈ మహాదర్న కార్యక్రమాన్ని జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం ముందు మహాదర్న కార్యక్రమం నిర్వహించామని,మా చిరకాల వాంఛ ఒక్కటేనని,అది ఎస్టీ జాబితాలో వాల్మీకి బోయకులాన్ని చేర్చాలని,ఈ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందజేశామన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూల నుండి వచ్చిన వాల్మీకి బోయ సోదరులకు ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు.స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల చివరి రోజు ఇంతటి కార్యక్రమం చేయడం శుభపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోరే లింగయ్య,ఉపాద్యాక్షుడు మిణుగు చంద్రశేఖర్, మిణుగు నరేష్,చిప్పల సాంక్కర,చుంచుల వెంకటేష్, ముస్కె స్వామి,ముస్కె శ్రీను, పలుగ్రామల వాల్మీకి బోయలు పాల్గొన్నారు.

# శాతవాహనలో స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను జాతీయ సేవా పథకం శాతవాహన విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో సోమవారం ఫ్రీడమ్ ర్యాలీని నిర్వహించారు. విధ్యార్థులు, స్వచ్ఛంద సేవకులు, అధ్యాపక సిబ్బంది కాలేజీ ఆవరణ నుంచి పరిపాలన భవనం వరకు ర్యాలీ చచేశారు. ఈ సంధర్బంగా శాతవాహన విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ మల్లేశ్ సంకశాల మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిగా నేటి యువత తమవంతు బాధ్యతగా దేశ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. శాతవాహన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ కె.శ్రీవాణి, యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎ.జయంతి, డి.హరికాంత్, డాక్టర్ నజీముద్దీన్ మునావర్, విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీరంగ ప్రసాద్, ప్రొఫెసర్ ఎస్.సుజాత, డాక్టర్ కె.పద్మావతి హు మేరా తస్నీమ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.విజయ్‌కుమార్, డాక్టర్ నమ్రత, డాక్టర్ ఎం.సరసిజ తదితరులు పాల్గొన్నారు.

